వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 19, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు


## నేడు నర్సంపేటలో మెడికల్ కళాశాల ప్రారంభం



15లో.. హాజరుకానున్న మంత్రులు, ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే






## పేదల భూముల్లో
# ప్రభుత్వ కార్యాలయాలు

2 లో..



అక్రమంగా కలెక్టరేట్, ఆసుపత్రి నిర్మాణం..?

కబ్జా, కాస్తులో ఉన్నా భవన నిర్మాణాలు

నిర్వాసితుల గోడు పట్టని పాలకులు, ప్రజాప్రతినిధులు

హైకోర్టు ఆదేశాలు బేఖాతరు... కౌంటర్ దాఖలు చేయని అధికారులు..?

నష్టపరిహారంతో పాటు భూములు కేటాయించాలని నిర్వాసితుల డిమాండ్

**భూపాలపల్లి, ప్రభాతవార్త:** పేదలకు చెందిన పట్టా భూములను అన్యాక్రాంతం అయ్యే క్రమంలో ఆదుకునే ప్రభుత్వ యంత్రాంగం ఏకంగా 123 మంది పేద మధ్య తరగతికి చెందిన భూములను ఎటువంటి సమాచారం లేకుండా ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించిన వైనం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. భూపాలపల్లి రెవిన్యూ శాఖకు చెందిన అధికారులు పేద బలహీన వర్గాలకు చెందిన సుమారు 30 ఎకరాల్లో కాస్తు, కబ్జాలో పట్టా కలిగి ఉన్న భూములను సీలింగ్ (ప్రభుత్వ) భూమిగా తమకు తామే ప్రకటించుకుని జిల్లా కేంద్రంలోని కొంపల్లి శివారు మంజూర్‌నగర్ సర్వే నెంబర్ 141/1 నుండి 141/79 వరకు గల భూమిలో 100 పడకల ఆసుపత్రి, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంను నిర్మాణం చేయటం జరిగింది.

5 లో..

## మన్యంలో తొలి కంటైనర్ పాఠశాల ఏర్పాటు

అడవి బిడ్డల అఆల ఓనమాలుకు శ్రీకారం

మరో మూడు కంటైనర్ పాఠశాలల నిర్మాణదిశగా ప్రతిపాదనలు

ఏజెన్సీలో విద్యావ్యవస్థను పట్టిష్టం చేయడమే లక్ష్యమన్న మంత్రి సీతక్క

వినూత్న ఆలోచనలతో జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుతున్న జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్



2లో..

## రాహుల్‌గాంధీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను
# వెనక్కి తీసుకోవాలి



2లో..

దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబం

రాష్ట్ర శిశుసంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

ప్రధాని మోడి దిష్టిబొమ్మ దగ్ధం



## గాడ్సే వారసులు దేశాన్ని
# పరిపాలిస్తున్నారు

తీవ్రవాదులలాగా బిజెపి నేతల వాఖ్యలు

చోద్యం చూస్తున్న ప్రధాని

టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్

# పేదల భూముల్లో ప్రభుత్వ కార్యాలయాలు

మొదటిపేజీ తరువాయి

1982 నుండి కాస్తు, కబ్జాలో ఉండి పట్టాలు కలిగిన వారి భూములలో నిర్మాణాలు చేపట్టడం పట్ల ఆందోళన చెంది ఎట్టకేలకు బాధితులు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో విచారణ చేపట్టిన హైకోర్టు గత ఏడాది ఆగస్టులో అట్టి సర్వేనెంబర్‌లో పహణి రికార్డు ప్రకారం ఎవరు పట్టాలు కలిగి ఉన్నారో తెలియపరచాలని ఈ విషయంలో కౌంటర్ దాఖలు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ఏడాది గడచినా ఇప్పటి వరకు ఎటువంటి సమాచారంను ఇవ్వనందున పట్టాలు కలిగి ఉన్న పేదలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఓ వైపు హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ఖాతరు చేయకుండా సమాచారం ఇవ్వటంలో జాప్యం చేస్తుండటంతో పలువురు నిర్వాసితులు జిల్లా కలెక్టర్‌కు సైతం తమ విన్నపంను లిఖిత పూర్వకంగా అందజేశారు. ఇదిలా ఉండగా భూములు కలిగిన 123 మందిలో కొంత మంది నష్టపరిహారం కోసం ఎదురుచూసి మరణించగా వారి వారసులు సైతం నష్టపరిహారం అందుతుందా అని ఎదురు చూస్తున్నారు. పట్టా భూములను అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన రెవిన్యూ శాఖ అధికారులు వారే పట్టా భూమిని ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ ఏకంగా నిర్మాణాలు చేయటంతో పాటు పట్టాలు కలిగిన వారికి ఎటువంటి నోటీసులు, నష్టపరిహారం ఇవ్వకుండా కబ్జా చేయటం పట్ల పేదలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ భూములను తమకు అందజేయాలని, లేని పక్షంలో నష్టపరిహారం చెల్లించాలని, మరో చోట భూములను కేటాయించాలని పట్టాదారులు డిమాండ్ చేస్తున్నారు.

### అసలు ఏం జరిగింది....

భూపాలపల్లి మండలం కొంపల్లి శివారులోని సర్వేనెంబర్ 141/1 నుండి 141/79 వరకు గల భూములలో గత 40 సంవత్సరాల నుండి 123 మంది సుమారు 30 ఎకరాల స్థలంలో లావణి పట్టా, రిజిస్ట్రేషన్ దస్తావేజులు, పైసల పట్టిలో నాజీం జమాబందీలో రికార్డు అయి ఉన్నారు. అట్టి భూములలో 40 ఏళ్ల నుండి ఖాస్తులో ఉండి పంటలు వేయటం జరిగింది. 30 ఎకరాల స్థలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన వారు అధికంగా ఉండటం గమనార్హం. అట్టి భూములలో గత 30 ఏళ్ల క్రితం మండల రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ మోఖా పరిశీలన చేసి పంటల వివరాలను సేకరించారు. ఆ సమయంలో పేదలు పంటలు వేసుకొని సాగుచేసుకున్నట్లు గుర్తించారు. తెలంగాణ ప్రభుత్వం జయశంకర్ భూపాలపల్లి జిల్లాను ఏర్పాటు చేసిన అనంతరం సమీకృత కలెక్టర్ కార్యాలయంతో పాటు ప్రభుత్వ వైద్యశాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఇందుకు అవసరమైన ప్రభుత్వ భూమిని సేకరించాలని రెవిన్యూ శాఖను ఆదేశించగా అప్పటి అధికారులు సర్వేనెంబర్ 141లో గల భూమి అనువైనదిగా గుర్తించారు. 2010లో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన అధికారులు సర్వేనెంబర్ 141లోని స్థలంను నిర్మాణ పనులు చేపట్టిన సంబందిత శాఖకు అప్పగించారు. నిర్మాణ పనులను నిలుపుదల చేయకపోగా భవన నిర్మాణ పనులను వేగవంతం చేయటంతో భూములు కోల్పోయిన వారంతా స్థానిక ఎంఎల్ఎ, ఇతర ప్రజాప్రతినిధులను కలసి వినతులను అందజేశారు. ఎట్టకేలకు తమకు న్యాయం జరగనందున ఈ క్రమంలో కాస్తు, కబ్జాలో ఉన్న పేద మద్య తరగతి వారు ఆందోళన చెంది అప్పటి రెవిన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్, వరంగల్ కోర్టును ఆశ్రయించారు. అయినప్పటికి నిర్మాణ పనులను కొనసాగిస్తుండగా ఎట్టకేలకు హైకోర్టును ఆశ్రయించారు.

### నిభంధనలకు విరుద్ధంగా నిర్మాణ పనులు...

సర్వే నెంబర్ 141లోని భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టారని, కబ్జాలో ఉన్న పట్టాదారులకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఆక్రమించి పనులు నిర్వహిస్తున్నారని గుర్తించిన హైకోర్టు పనులు నిలుపుదల చేయాలని స్టాటస్‌కో విధిస్తూ 2014లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధికారులను ఆదేశించారు. హైకోర్టు ఆదేశాలను ఖాతరు చేయకుండా కంటేమ్ట్ ఆర్డర్ ఇచ్చినా అధికారులు పనులను నిలుపుదల చేయనందున నిర్వాసితుల తరపున స్పందించిన హైకోర్టు పనులు నిలపకుండా, కోర్టు ఆదేశాలను బేఖాతరు చేసినందున అప్పటి రెవిన్యూ డివిజనల్ అధికారికి 1000 జరిమానా, నెల రోజుల పాటు శిక్షను విధించింది. అయినప్పటికి అధికార పార్టీ అండతో కలెక్టర్ సమీకృత భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి ముందుగా 100 పడకల ఆసుపత్రిని, కొద్ది మాసాల అనంతరం కలెక్టర్ కార్యాలయ పనులను పూర్తి చేశారు. తాజాగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు 2023లో కౌంటర్‌ను దాఖలు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది. ఏడాది దాటినా నేటి వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కౌంటర్ దాఖలు చేయనందున నిర్వాసితులు పలువురు సైతం కలెక్టర్‌కు వినతి పత్రాలను అందజేశారు. అయినా నేటి వరకు ఫలితం లేకుండా పోయింది. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో సైతం కలెక్టర్‌ను కలసి తమకు న్యాయం చేయాలని భూములు కోల్పోయిన వారిలో ఒకరు వినతి పత్రం అందజేయటం జరిగింది.

### తప్పుడు ధృవీకరణ పత్రాలు...

కొంపల్లి శివారులోని సర్వేనెంబర్ 141లో గల కాస్తు కబ్జాలో ఉన్న పేదలకు చెందిన సుమారు 30 ఎకరాలను ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా నిర్మాణ పనులను చేపట్టిన ప్రభుత్వ అధికారులు తప్పుడు రికార్డులను సృష్టించారు. 2010 నుండి నిర్మాణ పనులను చేపట్టిన జిల్లా యంత్రాంగం కాస్తు కబ్జాలో ఉన్న వారికి నోటీసులు ఇచ్చినట్లు తప్పుడు రికార్డులను తయారు చేశారు. కొంపల్లి గ్రామానికి చెందిన కుర్రి సమ్మయ్య అనే అతనికి సర్వేనెంబర్ 141/58లో ఆరు గుంటల భూమి కలిగి ఉండగా 18.09.2011 మరణించగా రెవిన్యూ శాఖ వారు ఫామ్ 11లో 28.02.2012లో నోటీసు జారీ చేసినట్లు ధృవీకరణ చేశారు. అదే విధంగా అదే గ్రామానికి చెందిన ఎడ్ల భద్రయ్య 141/55లో 11 గుంటల భూమి కలిగి ఉండగా 29.03.2010లో చనిపోగా 26.02.2012లో నోటీసు ఎలా ఇస్తారు. పుల్లూరిరామయ్యపల్లికి చెందిన గొట్టే పంతులు సర్వే నెంబర్ 141/26లో ఆరుగుంటల స్థలం ఉండగా 30.08.2006 మరణించగా 28.02.2012లో నోటీసులు జారీ చేసినట్లు రెవిన్యూ శాఖ వారు రికార్డులను తయారు చేశారు. మరణించిన వారికి ఏ విధంగా నోటీసులు ఇస్తారో ఈ విషయంతో అవగతమవుతుంది. నోటీసుల విషయాన్ని పరిశీలన చేస్తే రెవిన్యూ శాఖ వారు స్థానికంగా విచారణ చేపట్టకుండా కబ్జా, కాస్తులో ఉన్నా, పట్టాలు కలిగిన వారిని విచారణ చేసి సంతకాల సేకరణ చేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా రికార్డులను తయారు చేయటం అక్రమాలకు పాల్పడినట్లు అవుతుందనేది నిజం.

### రికార్డుల వారిగా పహాణి పత్రికలో నమోదైన వైనం.....

రెవిన్యూ రికార్డులలో గత 40 ఏళ్ల నుండి పహణీ రికార్డులను పరిశీలన చేస్తే ఆసక్తికర విషయాలు బయటపడుతున్నాయి. ఒకే సర్వేనెంబర్ కలిగిన భూమిని రెవిన్యూ శాఖ వారు ఒక సారి పట్టా, ఒకసారి అసైన్మెంట్‌గా చూపించటం జరుగుతున్నది. సర్వేనెంబర్ 141/1 నుండి 141/79 వరకు గల భూమి వివరాలలో 1983=84లో పట్టా, 1986=87లో పట్టా, 1994=95లో పట్టా, 1998=99లో పట్టా, 2001=02లో పట్టా, 2004=05లో పట్టా, 2007=08లో పట్టా, 2010=11లో పట్టా, 2012లో పట్టాగా పహనీ రికార్డులలో నమోదు కాగా అదే సంబందించిన భూమిని 2012లో పహని పట్టాగా, 2017లో అసైన్మెంట్‌గా, 2019=20లో అసైన్మెంట్‌గా తాజాగా ఇటివల ఇచ్చిన రికార్డులలో సైతం కొంత మందికి పట్టాగా, మరికొంత మందికి అసైన్మెంట్‌గా నమోదు చేయటం జరిగింది.

### హైకోర్టు ఆదేశాలు బేఖాతరు.....

కొంపల్లి శివారులోని సర్వేనెంబర్ 141లోగల భూమి విషయంలో కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు గత ఏడాది డబ్ల్యూపి నెంబర్ 12264/2023 మరియు డబ్ల్యూపి నెంబర్ 12258/2023 జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఏడాది దాటినా నేటి వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కౌంటర్ దాఖలు చేయకపోవటం గమనార్హం. అధికారులు కౌంటర్ దాఖలు చేయకపోవటాన్ని తీవ్రంగా పరిగణించిన భూములు కోల్పోయిన వారు జిల్లా కలెక్టర్‌కు పలుమార్లు వినతులను ఇవ్వటం జరిగింది. వాస్తవానికి పట్టాదారులకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా నష్టపరిహారం చెల్లించకుండా దర్జాగా కబ్జా చేసి భవన నిర్మాణాలు చేసిన సంబందిత శాఖ అధికారుల తీరు పట్ల పేదలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది రెవిన్యూ శాఖలో పనిచేస్తున్న అధికారులు అట్టి స్థలం సీలింగ్ భూమిగా పరిగణించి నిర్మాణాలు చేశారని, ఈ విషయంలో ఎవరికి నష్టపరిహారం చెల్లించాల్సిన అవసరం లేదని చెబుతున్నట్లు సమాచారం.

### ఏళ్లతరబడి కాస్తులో ఉన్నా కబ్జా చేశారు...

#### గరిమిల్ల నర్సింహారెడ్డి, గొల్లబుద్దారం, భూపాలపల్లి మండలం;

సర్వేనెంబర్ 141/67/02లో ఏడు గుంటలు, 141/67/03లో ఆరు గుంటల భూమి ఉండగా గత 40 ఏళ్ల నుండి కాస్తు కబ్జాలో ఉన్నాం. పట్టాలు సైతం పొంది ఉన్నాం. అట్టి భూమిలో మేము పంటలు కూడా వేయటం జరిగింది. ఎటువంటి సమాచారం లేకుండా నాకు కల భూమిని రెవిన్యూ వారు బలవంతంగా లాక్కుని భవనాలు నిర్మించారు. తీసుకున్న భూమికి నష్టపరిహారంతో పాటు అంతే భూమిని మార్కెట్ ధర ప్రకారం అందజేయాలి.

### ప్రజాప్రతినిధులు స్పందించాలి....

#### కొత్త చంద్రయ్య, ఖాసీంపల్లి, భూపాలపల్లి మండలం

పట్టాలు కలిగిన మాకు చెందిన భూములను రెవిన్యూ అధికారులు బలవంతంగా లాక్కుని ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించటం ఎంత వరకు సమంజసం. గత 42 ఏళ్ల నుండి నేను పట్టా కలిగి ఉన్నా. రెవిన్యూ వారు ఎటువంటి నోటీసు కూడా ఇవ్వకుండా నాకు చెందిన 8 గుంటల భూమిని లాక్కున్నారు. ఇప్పటి వరకు ఎటువంటి నష్టపరిహారం ఇవ్వలేదు. ఈ విషయంలో భూపాలపల్లి ఎంఎల్ఎ స్పందించి మాకు న్యాయం చేయాలి.

### తక్షనమే నష్టపరిహారం చెల్లించాలి....

#### ఎండి ఆప్జల్‌భీ, కొంపల్లి, భూపాలపల్లి మండలం

నేను పేద మైనార్టీ కుటుంబానికి చెందిన దానిని. నాకు గల నాలుగు గుంటల భూమిని రెవిన్యూ శాఖ వారు లాక్కుని బిల్డింగ్‌లు కట్టారు. నా భూమిలో బిల్డింగ్ కట్టడం వలన నిరాశ్రయురాలిని అయ్యాను. పేదరికంలో ఉన్న నాకు ఇప్పటి వరకు కనీసం నష్టపరిహారం ఇవ్వలేదు. పోయిన భూమికి బదులు మరో చోట భూమిని కేటాయించాలి. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలి.

### హైకోర్టు ఆదేశాలు పట్టించుకోవటం లేదు....

#### ఎడ్ల సమ్మక్క, కొంపల్లి , భూపాలపల్లి మండలం

నేను హరిజన కుటుంబానికి చెందిన దానను. కడు పేదరికంలో మగ్గుతున్నాను. నాకు సర్వేనెంబర్ 141లో 11 గుంటల భూమి కలదు. భూమికి సంబందించిన పట్టా పాస్‌బుక్ కలిగి ఉన్నాను. గత కొన్నేళ్ల క్రితం నుండి పత్తి పంటలను అట్టి భూమిలో పండించాను. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా రెవిన్యూ వాళ్లు నా భూమిని లాకున్నారు. ఈ విషయంలో నేను మరికొంత మందితో కలసి హైకోర్టును ఆశ్రయించగా కౌంటర్ వేయాలని కలెక్టర్‌ను ఆదేశించినా పట్టించుకోవటం లేదు. ఏడాది గడచినా కౌంటర్ వేయటం లేదు.

### గతంలో జరిగిన విషయంలో సమాచారం లేదు.....మంగీలాల్ రెవిన్యూ డివిజనల్ అధికారి భూపాలపల్లి;

భూపాలపల్లి మండలం కొంపల్లి శివారు సర్వేనెంబర్ 141లో భూ కేటాయింపు విషయం, ప్రభుత్వ భవన నిర్మాణం విషయంలో నాకు పూర్తి స్థాయి సమాచారం లేదు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమాచారంను తెలుసుకోవటం జరుగుతుంది. అప్పటి వరకు ఈ విషయంలో తాను వివరణ ఇవ్వలేనని చెప్పారు.

# మన్యంలో తొలి కంటైనర్ పాఠశాల ఏర్పాటు

**ములుగు జిల్లా, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :**

గత పదేళ్ల పాలనలో మన్యంలో విద్యావ్యవస్థ ఒంటెద్దు పోకడ పాలకుల తీరుతో నిర్లక్షం నీడన సన్నగిల్లిపోయింది. అడవి బిడ్డల చేత అఆల ఓనమాలు దిద్దించాల్సిన నాటి ప్రభుత్వం, అడవి బిడ్డల అభివృద్ధిని పక్కనపెట్టి, ఈ ఏజెన్సీ ప్రాంత వనరుల విధ్వంసానికే పెద్దపీట వేసింది. అఆల ఓనమాలు దిద్దాల్సిన ఆ చిట్టి చేతులు నాడు మట్టిలో ఆట బొమ్మ అయింది. కాలం మారింది ప్రభుత్వం మారింది. పాలకులు మారారు. అధికారుల ఆలోచన తీరు మారింది. ఏజెన్సీ ప్రాంతంపై మంచి పట్టు ఉన్న మంత్రి సీతక్క అధికారంలోకి రాగానే ఏజెన్సీలో గిరిజన గూడేలలో కుంటుబడ్డ విద్యావ్యవస్థపై మెరుగైన ప్రణాళిక రూపొందించే దిశగా అడుగులు వేశారు. ములుగు జిల్లాలో అత్యధికంగా అటవీ ప్రాంతం కావడంతో, అటవీ ప్రాంతం పరిధిలో ఏదైనా పని చేయాలన్న కఠినమైన ఆంక్షలుతో కూడిన నియమ నిబంధనలను అటవీ శాఖ అమలు చేస్తుంది. శాశ్వత నిర్మాణాలపై అటవీ శాఖ ఆంక్షలను అధిగమిస్తూ తెలంగాణలోనే తొలి కంటైనర్ పాఠశాలను ములుగు జిల్లా, కన్నాయిగూడెం మండలం, అటవీ ప్రాంతంలోని మారుమూల గ్రామం బంగారుపల్లి వలస గుత్తికోయ గూడెంలో ఆవిష్కృతమైంది. మంత్రి దనసరి అనసూయ సీతక్క సెప్టెంబర్ 17న ప్రజాపాలన దివస్ సందర్భంగా దీనిని ప్రారంభించారు. ఛతీస్ ఘడ్‌లో నక్సల్ ప్రాబల్యం ఎక్కువగా ఉండి బతుకు భారం అవుతుందని భావించి పొరుగున ఉన్న తెలంగాణలోని ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బంగారుపల్లిలో గుత్తికోయలు తలదాచుకుంటున్నారు. పదిహేనేళ్లుగా ఇక్కడే ఉంటూ జీవనం సాగిస్తున్నారు. బంగారుపల్లి గుత్తికోయి గూడెంలో 36 కుటుంబాలు ఉన్నాయి. సుమారు 130 మంది జనాభాలో 27 మంది పిల్లలు చదువుకుంటున్నారు. ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలను ప్రారంభించింది. సమగ్ర శిక్షలు కింద నిధులను 2020-21 బడ్జెట్ కేటాయింపులతో పాఠశాల భవనానికి అప్పటి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. పాఠశాల భవనానికి అప్పటి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. పాఠశాల నిర్మాణానికి అధికారులు సన్నాహాలు చేశారు. ఈ పాఠశాల నిర్మాణానికి అటవీశాఖ అధికారులు అభ్యంతరం చెప్పారు. బంగారుపల్లి గుత్తికోయ గూడెం పూర్తిగా అటవీ శాఖ పరిధిలో ఉండటంతో అక్కడ పాఠశాల భవన నిర్మాణానికి అనుమతులు ఇవ్వలేదు. భవన నిర్మాణానికి మంజూరైన నిధులు వెనక్కి వెళ్లిపోయాయి. నాటి నుండి పాఠశాలను ఒపూరి గుడిసెలో నిర్వహిస్తున్నారు. కంటైనర్ పాఠశాల నిర్మాణానికి ముందు బంగారుపల్లి వలస గుత్తికోయ గూడెంలో పిల్లలు సౌకర్యవంతంగా లేని ఓ గుడిసెలో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. ఓ ఉపాధాయయిని, ప్రధానోపాధ్యాయుడు ఉన్నారు. కొత్త పాఠశాల భవన నిర్మాణానికి అటవీ అధికారులు అనుమతులివ్వలేదు. ఈ క్రమంలో కలెక్టర్ దివకర టి.ఎస్. వినూత్న ఆలోచనలతో కంటెయినర్ ప్రీ ఫ్యాబ్రికేటెడ్ పాఠశాల ఏర్పాటుకు బీజం పడింది. కలెక్టర్ నిధులు రూ. 13.50 లక్షలతో చేపట్టి ఈ పనులు పూర్తి చేశారు. ఈ కంటెయినర్ పాఠశాల విస్తీర్ణం చూస్తే 25 అడుగుల వెడల్పు, 25 అడుతుల పొడవు ఉంటుంది. ఇందులో 12 వరకు డ్యూయల్ డెస్కులతో పాటు ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు కూర్చోవడానికి 3 కుర్చీలు పటేట్ట స్థలం ఉంటుంది. రాష్ట్రంలో కంటెయినర్ దుకాణాలు, ఇళ్లు నిర్మిస్తున్నప్పటికి ప్రభుత్వ పాఠశాలగా తీర్చి దిద్దడం ఇదే తొలిసారి కావడం గమనార్హం కేవలం 10 రోజుల్లో పూర్తి చేసిన ఈ ప్రాజెక్టుకు నిధులు జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ నుండి తీసుకోబడింది. మరో మూడు గిరిజన గూడెల్లో కంటైనర్ స్కూళ్లను ఏర్పాటు అవసరం ఉందని మంత్రి సీతక్క ఉన్నారు. ఏటూరునాగారం మండలం ఎలిశెట్టిపల్లి, మామిడిగూడెం, రామకృష్ణాపూర్, గుత్తికోయిగూడెల్లో పిల్లలు విద్యాభ్యాసానికి ఆమడ దూరంలో ఉన్నారు. వారు నివసించే ప్రాంతాల పరిధి పూర్తిగా అటవీ శాఖ పరిధిలో ఉన్నాయి. ఈ ప్రాంతంలో శాశ్వత ప్రతిపాదిక భవనాలు నిర్మించడానికి అటవీ శాఖ అనుమతులను నిరాకరించింది. ఈ ప్రాంతంలో కూడా కంటైనర్ పాఠశాల నిర్మాణానికి మంత్రి చొరవతో అధికారులు సమాయత్తమవుతున్నారు. మరో మారుమూల ప్రాతంలో అత్యవసర వైద్య సేవలను అందిస్తూ తాడ్వాయి మండలం పోచారంలో మంత్రి సీతక్క కంటైనర్ ఆసుపత్రిని ప్రారంభించినప్పుడు ఈ సృజనాత్మక పరిష్కారం మరో మంచి పనికి మార్గం చూపించిందది. ఏజెన్సీ ప్రాంతాల్లో పాఠశాలలు, ఆసుపత్రులు, మౌలిక సదుపాయాలు వంటి మౌలిక సదుపాయాల వసతులను అభివృద్ధి చేసేందుకు అటవీ నిబంధనలను సరళీకరించాలని మంత్రి సీతక్క కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# రాహుల్‌గాంధీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

**మహబూబాబాద్, సెప్టెంబర్18, ప్రభాతవార్త:**

బిజెపి గాడ్సే వారసుల్లార ఖబర్ధార్ వెంటనే రాహుల్‌గాంధీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర శిశుసంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. బుధవారం స్థానిక నెహ్రూసెంటర్‌లో జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనతరం దేశ ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఢిల్లీ నడిబొడ్డున బిజెపి మాజీ ఎమ్మెల్యే తన్వీందర్ సింగ్ ఆరా ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబ వారసుడు రాహల్‌గాంధీ జోలికి వస్తే బిజెపి నాయకుల ఉనికి లేకుండా చేస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అంటే మతరాజకీయాల పార్టీ కాదని మతాలను, కుటుంబాలను గౌరవించి కలుపుకపోయే పార్టీ అన్నారు. దేశ ప్రజలను రెచ్చగొట్టే విధంగా బిజెపి నాయకుల వైఖరి ఉందన్నారు. ఆనాడు గాంధీ కుటుంబం తమ సొంత డబ్బును దేశ స్వాతంత్ర్యం కోసం ఖర్చు చేసిందని గుర్తుచేశారు. రాజీవ్‌గాంధీ తీసుకొచ్చిన పంచాయతీరాజ్ 73,74చట్టం ద్వారా నేడు ఢిల్లీ నుండి గ్రామాలకు నిధులు వస్తున్నాయన్నారు. దేశంలో మహిళలకు రిజర్వేషన్ తీసుకొచ్చిన ఘనత రాజీవ్‌గాంధీకే దక్కుతుందన్నారు. వెంటనే బిజెపి నాయకత్వం క్షమాపణ చేప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి పొరిక బలరాంనాయక్, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు అంజయ్య, మండలపార్టీ అధ్యక్షుడు రాంరెడ్డి, వార్డు కౌన్సిలర్లు, నాయకులు అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్, ఎం.డి హరుణ్, దస్రునాయక్, చారి, వెంకన్న, రాధ, లకావత్ పద్మ, విజయ, సత్యమనోరమ తదితరులు పాల్గొన్నారు.

# తీగరాజుపల్లిలో సంచరిస్తున్న కొండచిలువలు

### -భయం గుప్పిట్లో రైతులు, మత్స్యకారుడులు, గొర్లకాపరులు

**సంగెం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త**



సంగెం మండల పరిధిలోని తీగరాజుపల్లి గ్రామంలో ఇటీవల కొండ చిలువలు సందడి ఎక్కువ పెరిగిపోయాయి. గత ఆరు సంవత్సరాల క్రితం స్థానిక గ్రామ పెద్ద చెరువులో స్థానిక మత్స్యకారులు చేపల వేటకు వెళ్లగా ఆ రోజు అనూహ్య రీతిలో చేపల వలలో అతి భారి పొడవైనటువంటి కొండ చిలువ వలలో చిక్కుకుంది. దీంతో మత్స్యకారులు బయపడి బయటకు వచ్చారు. పెద్ద చేప అనుకొని వలను నెమ్మదిగా లాగడంతో అతి భారి పొడవైన కొండవ చిలువ లభ్యమైంది. దానిని చంపివేశారు. ఆనాటి నుండి మొదలు ప్రతి సారి మత్స్యకారులకు కొండ చిలువలు కనిపిస్తున్నాయని, ఇవే కాకుండా గత ఎండకాలంలో చెరువు అంచున అతి భారి పొడవైన కొండచిలువ కనిపించడంతో వారు చేపలు పట్టకుండనే వెనుదిరిగి వచ్చారు. ఆనాటి నుండి రెండు సంవత్సరాల వరకు చేపల వేటకు వెళ్లలేదు. ఇదిలా ఉంటే కొండ చిలువలు రైతుల పొలాల్లోకి పంట చేలల్లోకి వస్తున్నాయని రైతులు భయభ్రాంతులకు గురవుతున్నారు. గత రెండు నెలల క్రితం గొర్ల కాపరులు తమ గొర్లను అడవికి మేపడానికి వెళ్లినప్పుడు ఒక గొర్రెను కొండ చిలువ నోటితో పట్టుకొని మింగుతుండగా గొర్రె అరుపు విని హుటాహుటిన కాపరులు భయభ్రాంతులకు గురై వెంటనే ఇనుప గుణపంతో కొట్టి చంపారని తెలిపారు. అలాగే సంగెం వెళ్లే రోడ్డు మీద కూడా కొండ చిలువలు పారుకుంటూ వెళుతున్నాయని వాహన చోదకులు తెలుపుతున్నారు. ఇదిలా ఉంటే బుధవారం రోజును స్థానిక గ్రామానికి చెందిన నాంపల్లి శ్రీనివాస్ అనే రైతు తన మొక్కజొన్న చేను కోయడానికి మహిళా కూలలను తీసుకొని మొక్కజొన్న చేనును కోస్తుండగా మహిళా కూలీలకు హటాత్తుగా 17 అడుగుల పొడవైన భారీ కొండ చిలువ చేనులో కనిపించడంతో మహిళలు ఒకే సారి భయభ్రాంతులకు గురై చేను బయటి పరిగెత్తారు. దీంతో చుట్టు పక్క రైతులకు తెలుపడంతో వారు ఇనుప గుణపాలతో పొడిచి చంపారు. దీంతో మహిళా కూలీలు ఊపిరి పీల్చుకున్నారు. అయినప్పటికి మొక్కజొన్న కోతను వదిలిపెట్టి తమ ఇండ్లల్లోకి వచ్చారని తెలిపారు. ఈ కొండ చిలువలతో తీగరాజుపల్లి గ్రామ రైతులు కూలీ వారు, గొర్రెకాపరులు, మత్స్యకారులు తమ ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని బయంతో వణికిపోతున్నారు. గత ఆరు సంవత్సరాల నుండి కొండ చిలువల సంఖ్య పెరుగుతుందని, దీనిపై సంబంధిత అటవీ శాఖాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## నేరాలు-దారుణాలు

## కారు డీకొని హోంగార్డుకు తీవ్ర గాయాలు

**ఖానాపురం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త**



కారు డీకొని హోంగార్డుకు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని బుదరావుపేట గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం బుదరావుపేట గ్రామంలో లారీ బ్రేక్‌డౌన్ అయి ట్రాఫిక్ అంతరాయం కలగడంతో హోంగార్డు అయిన ఎర్రయ్య కానిస్టేబుల్ సుమన్‌తో కలిసి ట్రాఫిక్ క్లియర్ చేస్తుండగా వేగంగా వచ్చిన కారు ఎర్రయ్యను డీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఎర్రయ్యను నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

## వెటర్నరీ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలుగా డా.శ్రీలక్ష్మీ

**ఖానాపురం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త**



వరంగల్ జిల్లా వెటర్నరీ డాక్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలుగా ఖానపురం పువైద్యాధికారి డా.శ్రీలక్ష్మిని ఎన్నుకోవడం జరిగింది. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన అసోసియేషన్ ఎన్నికల్లో ఎన్నికల ఇంచార్జిల ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాలెట్ ఓటింగ్‌లో మెజార్టీ ఓట్లను సాధించి జిల్లా అధ్యక్ష పదవికి ఎన్నికకావడం జరిగింది. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ వెటర్నరీ డాక్టర్ అసోసియేషన్ ఎన్నికల్లో జిల్లాలోని వెటర్నరీ డాక్టర్ పాల్గొని మహిళా డాక్టర్‌కు జిల్లా అధ్యక్షురాలిగా ఉమ్మడి జిల్లాలోనే మొదటి అవకాశం లభించడం ఎంతో సంతోషకరమన్నారు. ఎన్నికకు సహకరించి గెలిపించిన వెటర్నరీ వైద్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. వైద్యుల హక్కుల సాధన కోసం పాటుపడుతూ... సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నికైన ఖానాపురం పవువైద్యాధికారిని డా.శ్రీలక్ష్మికి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## ధరల పెరుగుదలతో సామాన్యప్రజలపై పెనుభారం

**గార్ల, సెప్టెంబర్18 ప్రభాతవార్త:**



నూనెల ధరలు ఒకేసారి పెరగడంతో సామాన్య ప్రజలపై పెనుభారం పడిందని బహుజన సమాజ్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్న అన్నారు. బుధవారం పార్టీ ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం సామాన్య ప్రజానికానికి భారిగా షాక్ ఇచ్చిందని, వంట నూనెలు సలసల కాగుతున్నాయని, ఆవేదిలో సామాన్యుడు విలవిలాడుతున్నాడని, ఒఒక్కసారిగా నూనెధరలు పెరగడంతో ప్రజలు ఆగ్రహిస్తున్నారని పేర్కొన్నారు. పెరుగుతున్న నిత్యవసర సరుకులను కేంద్రప్రభుత్వం నియంత్రణ పెట్టాలని, గ్రామాలలో ధరలను హోల్‌సెల్ ధరలకు ఇవ్వకుండా మరింత పెచ్చుగా అమ్ముతున్నారని దీంతో సామాన్య ప్రజలు మరింత మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ధరలపై నియంత్రణ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న స్థానిక ఎన్నికల్లో ఓటురూపంలో ప్రజలు తగిన గుణపాఠం చెప్పనున్నారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు సుధాకర్, నరేష్, సురేష్, మహేష్, కిరణ్, తదితరులున్నారు.

## కొనసాగుతున్న గణేశ్వరుడి విగ్రహాల నిమజ్జనం

**గార్ల, సెప్టెంబర్18 ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని పలు వాడలలోని గణేష్ విగ్రహాలు, జీవంచిపల్లి, గోపాలపురం, పోచారం, తదితర గ్రామాలలోని గణేష్ విగ్రహాలను బుధవారం ఆయా గ్రామాలలో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం రోడ్, జండాబజార్ రోడ్‌లోని ఆయా గణేష్ కమిటి, జీవంచిపల్లిలో ప్రియదర్శిని యూత్ ఆధ్వర్యంలో 13రోజుల పాటు నిష్ఠగా నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహించి ఉద్వాసన చేసి ప్రత్యేక వాహనాలలో ప్రధాన వీధుల గుండా శోభయాత్రలు నిర్వహించి మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, డ్యాన్స్‌లతో సంబరాలతో స్థానిక పాఖాల చెక్‌డ్యాంలో నిమజ్జనం చేశారు. జీవంచిపల్లిలోని ప్రియదర్శిని యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులలో భాగంగా విఘ్నేశ్వరుడి వద్ద 13రోజుల పాటు ప్రత్యేక పూజలందుకున్న మహాలడ్డు ప్రసాదాన్ని రావూరి ప్రశాంత్, నంద కుమారస్వామి, ఎడ్ల రాజశేఖర్, మద్దోజు నరేష్ 75వేల రూపాయలతో సొంతం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో ఆయా గణేష్ కమిటిలు, గ్రామస్తులు, తదితరులున్నారు.

## ఓటరు జాబితా సమావేశానికి విధిగా హాజరుకావాలి

**గార్ల, సెప్టెంబర్18 ప్రభాతవార్త:**

గ్రామపంచాయితీల ముసాయిదా ఓటరు జాబితాలపై గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశమందిరంలో ఏర్పాటు చేయనున్న సమావేశానికి మండలంలోని అన్ని రాజకీయపార్టిల బాధ్యులు విధిగా హాజరు కావాలని ఎంపిడిఓ మంగమ్మ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు గ్రామపంచాయితీల ముసాయిదా ఓటరు జాబితాలపై ఉదయం 11గం.లకు నిర్వహించే సమావేశానికి అన్ని రాజకీయ పార్టిల బాధ్యులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## బిజెపి ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం

**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :**

ముల్కనూర్‌లో ఢిల్లీ బిజెపి ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బుధవారం రోజున యూత్ కాంగ్రెస్ మాజీ అసెంబ్లీ అధ్యక్షులు గజ్జల రమేష్ ఆధ్వర్యంలో బీజేపీ ఎమ్మెల్యే అరవింద్ సింగ్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన ఇందిరాగాంధీ కుటుంబాన్ని అవమానిస్తూ రాహుల్ గాంధీపై అనుచిత వాక్యాలు వెనక్కి తీసుకోవాలని లేని యెడల బిజెపి ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు శిబిరాల స్వరూప, యూత్ కాంగ్రెస్ నాయకుడు జక్కుల అనిల్, తాళ్లపల్లి కిరణ్, సుమన్, శ్రీకాంత్, రవీందర్, కరుణాకర్, అజయ్, మహేష్, విజయ్, ప్రభాకర్, శారద, స్వర్ణలత, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :**



టిఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని మండల టిఆర్ఎస్ నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. బుధవారం రోజున ఇటీవల గిరబోయిన అరుణ్ అనారోగ్యంతో మృతి చెందడంతో కార్యకర్త కుటుంబానికి మండల టిఆర్ఎస్ నాయకులు 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేస్తూ భవిష్యత్తులో అరుణ్ పిల్లలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ ముల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరం సదానందం, ఏదులాపురం మొగిలి, మాడుగుల అశోక్, గుడి కందుల రాజు, జక్కుల రాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల పనితీరు పరిశీలన

**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :**



మండల పరిధి గ్రామపంచాయతీల పనితీరును జెడ్పీ సీఈవో విద్యాలత పరిశీలించారు. బుధవారం రోజున జెడ్పీ సీఈవో విద్యాలత ముల్కనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ సేవ కార్యక్రమం మానవహారంలో పాల్గొని విద్యార్థిని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించిన అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించి అనంతరం ముల్కనూర్ గ్రామ పంచాయతీ వంగర గ్రామపంచాయతీలో పరిశుభ్రతపై పనితీరును పరిశీలించారు.



ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం ముల్కనూర్ పంచాయతీ సెక్రెటరీ పూర్ణచందర్ వంగర పంచాయతీ సెక్రెటరీ గుడికందుల మధు, మండలాధి కారులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో ప్రత్యేకాధికారుల విధులు, బాధ్యతలు ముఖ్యమైనవి

**-జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*కాటారం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*



గ్రామాల అభివృద్ధిలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారుల విధులు, బాధ్యతలు చాలా ముఖ్యమైనవని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం కాటారం మండల పరిషత్ కార్యాలయంలో కాటారం డివిజన్ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలం ముగిసినందున పారిశుద్ధ్య కార్యక్రమాలు చాలా ముఖ్యమని మండల ప్రత్యేక అధికారులు గ్రామాల్లో వారంలో రెండు రోజులు తనిఖీలు చేస్తూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బంది విధులను పర్యవేక్షణ చేయటం చాలా ముఖ్యమని తెలిపారు. ప్రత్యేక అధికారులు పర్యటనలో గుర్తించిన అంశాలను పరిశీలించడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. పాఠశాలలు, సబ్‌సెంటర్స్, రెసిడెన్షియల్ హాస్టల్స్, గ్రామ పంచాయతీ భవనాలు, ప్లాంటేషన్ కంపోస్ట్ షెడ్లు, వైకుంఠదామాలు తనిఖీ చేయాలని, తనిఖీ ఫోటోలను గ్రూపులో పోస్ట్ చేయాలని తెలిపారు. మన గ్రామ పంచాయతీ క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండాలని అదే మన గోల్ అని తెలిపారు. వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయటం వల్ల గ్రామాలు స్వచ్ఛతను సంతరించుకుని వ్యాధులు దరిచేరని సమాజం ఏర్పడుతుందని అన్నారు. గ్రామాలు స్వచ్ఛతకు జరుగుతున్న స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. రహదారులు వెంబటి వృక్షాలు తొలగించాలని అక్కడ మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించే చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామ పంచాయతీ అధికారులు పర్యవేక్షన చేయడం లేదని అధికారులు రావొద్దని ఆయన పేర్కొన్నారు. ప్రజల సంక్షేమంలో మీరు భాగస్వాములుగా ఉన్నారని, పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మీ అధికారులను, విధులను వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఆరుబయట వ్యర్థాలు కాల్చితే చర్యలు తీసుకోవాలని, కాల్చడం వల్ల శ్వాసకోశ వ్యాధులు వస్తాయని తద్వారా పర్యావరణం దెబ్బతింటుందని తెలిపారు. వ్యర్థాలు కాల్చితే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ప్రకారం 25వేల వరకు జరిమానా విధించడానికి అవకాశం ఉందని తెలిపారు. భగీరథ నీటి సరఫరా పర్యవేక్షణ చేయాలన్నారు. మంచినీటి సమస్య ఏర్పడితే తన దృష్టి తీసుకురావాలని సమస్య పరిష్కారానికి చర్యలు చేపడలామని ఆయన పేర్కొన్నారు. వేసవిలో చేపట్టిన చర్యల వల్ల గ్రామాల్లో సమస్యలు రాకుండా చేశామని, భవిష్యత్‌లో ఏదైనా సమస్య వస్తే తక్షణం పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేపించారు. సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, డీపీఓ నారాయణ రావు, మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు, ఎంపిడిఓ అద్దూరి బాబు, ఎంపిఓ పిల్లి వీరస్వామి, ఏపిఓ నేరడ వెంకన్న, గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారులు తదితరులు పాల్గొన్నారు.




# క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం

*కాటారం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని గిరిజన బాలుర గురుకులంలో 68వ ఎస్‌జిఎఫ్ఐ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలను నిర్వహించారు. క్రీడల్లో గెలుపొందిన వారికి కాటారం ఎస్సై మ్యాక అభినవ్, స్వయం కృషి స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకులు కొట్టే సతీష్, సభ్యులు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్‌జిఎఫ్ఐ సెక్రటరీ శిరంగి రమేష్, మండల విద్యాధికారి దేవా నాయక్, కళాశాల ప్రిన్సిపాల్ బి.లాలు, పీడీ, పిఈటీలు మంథని శ్రీనివాస్, మహేందర్, సరస్వతి, పూర్ణిమ, సరిత, రాజేశ్వరి, కోచ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్య నాణ్యమైన భోజనం అందించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*మహాముత్తారం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*



విద్యార్థులకు విద్య మెరుగైన నాణ్యమైన భోజనం అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం మహాముత్తారం మండలంలోని మోడల్ పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. భోజనం, కూరలను పరిశీలించారు. ఆకుకూర పప్పు, గుడ్డు వడ్డిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..6వ తరగతి నుండి ఇంటర్మీడియటన వరకు నిర్వహించనున్న కళశాలలో 302మంది నుండి 9వరకు, 97మంది ఇంటర్మీడియటన విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరు రిజిష్టర్‌లు పరిశీలించారు. 272విద్యార్థులు హాజరయ్యారని ప్రిన్సిపల్ తెలుపగా గైర్హజరు చాలా మంది ఉన్నారని ఏదేని ఆరోగ్య సమస్యలున్నాయా అడిగి తెలుసుకున్నారు. భూపాలపల్లి నుంచి విద్యార్థులు వస్తుంటారని బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల తరచూ గైర్హాజరు అవుతున్నారని, బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులు వేతనాలు సక్రమంగా ఇవ్వడం లేదని చాలా రోజుల నుండి పెండింగ్‌లో ఉన్నాయని తెలుపగా డిఈఓతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, ప్రిన్సిపల్ అహ్మద్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.



# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*మహాముత్తారం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*



రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యులను ఆదేశించారు. బుధవారం మహాముత్తారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ల్యాబ్‌వార్డులు, డ్రగ్ స్టోర్, వ్యాక్సిన్లు భద్రపరుచు గది, ఫ్రిజ్, రక్త పరీక్షలు నిర్వహించు గది, ఫ్రిజ్ రక్త పరీక్షలు నిర్వహించు గదిని, ఒపి రిజిష్టర్‌ను పరిశీలించారు. డెంగీ వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఎలాంటి వ్యాధులతో బాధపడే వారు వైద్య సేవలకు వస్తున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఎన్ని డెంగీ కేసులు నమోదు అయ్యాయని వైద్యులను అడుగగా ఒకటి వచ్చినట్లు తెలిపారు. జనరల్ వార్డులో చికిత్స పొందుతున్న వ్యాధి గ్రస్తులతో మాట్లాడి సమస్యలు, వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు. వైరలన జ్వరాలతో వైద్య సేవలకు వస్తున్న వారిని గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలకు ఆసుపత్రికి వచ్చే ప్రజలను మన అతిథులుగా భావవించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. డెంగీ, మలేరియా, చికెన్ గున్యా వంటి విషజ్వరాల భారిన పడిన రోగులను నిరంతరం పర్యవేక్షిస్తూ వైద్య సేవలు



అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు ప్రబలిన ప్రాంతాలలో జ్వర సర్వే నిర్వహించాలని తెలిపారు. పాము, కుక్క కాటు తదితర వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచుకోవాలని వైద్యులను ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, వైద్యులు సుధీర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**-జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ**

*కాటారం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

గ్రామాల స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. బుధవారం కాటారం మండలకేంద్రంలోని గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బుధవారం కాటారం మండల గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. గ్రామాలు స్వచ్ఛత సాధించుటకు వచ్చే నెల 2వ తేదీ వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు జరగనున్నాయని, ఇట్టి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి రోజు ఒక కార్యక్రమం ఉంటుందని, అట్టి కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. అంతకముందు కాటారం కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని పరిశీలించారు. సబ్ కలెక్టర్ ఛాంబర్, రికార్డు రూము, సిబ్బంది గదులను పరిశీలించారు. కార్యాలయం నిర్వహణ పరిసరాలు బాగున్నాయని అభినందించారు. కార్యక్రమాల్లో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, డిపిఓ నారాయణ రావు, మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, తహశీల్దార్ ఏ.నాగరాజు, ఎంపిడిఓ అద్దూరి బాబు, ఎంపిఓ పిల్లి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# గాడ్సే వారసులు దేశాన్ని పరిపాలిస్తున్నారు

**-తీవ్రవాదులలాగా బిజెపి నేతల వాఖ్యలు**

**-చోద్యం చూస్తున్న ప్రధాని**

**-టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్**



*హన్మకొండజిల్లాబ్యూరో్- ప్రభాతవార్త:*
గాడ్సే వారసులు దేశాన్ని పరిపాలిస్తున్నాడని రాజ్యాంగాన్ని లేక్కచేయకుండా ప్రజాస్వామ్యాన్ని లెక్క చేయకుండా బిజెపి కేంద్ర మంత్రి, ఎమ్మెల్యేలు ప్రధానమంత్రి మోడి, హోమ్ మంత్రి అమీత్‌షా కనుసన్నల్లో గాడ్సే విధానాలను అనుసరిస్తున్నారని పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ అన్నారు. బుదవారం ఏఐసిసి, టిపిసిసి ఆదేశాల మేరకు పార్లమెంట్ ప్రతిపక్ష నేత ఎక్స రాహుల్‌గాంధీపై బిజెపి నేతలు చేసిన వివాదాస్పద వాఖ్యలను నిరసనగా హన్మకొండ జిల్లా అంబేద్కర్ సెంటర్ వద్ద హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, తెలంగాణ రాష్ట్ర శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్‌గౌడ్ పాల్గొని మాట్లాడుతూ తీవ్రవాదాల్లాగా బిజెపి నేతలు మాట్లాడుతుంటే ప్రధాని, హోమ్ మంత్రి చోద్యం చూస్తున్నారని రాహుల్ గాంధీ ఆషామాషి వ్యక్తి కాదు. దేశ ప్రజలు ఒక ప్రధానమంత్రి కావాలని చూస్తున్న నేతను పట్టుకొని నాలుక కోస్తా, టెర్రిస్టుగా సంభోదిస్తే సహించేది లేదు. ఆనాడు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ వల్ల సొంత ప్రయోజనాల కోసం కానీ, పార్టీ ప్రయోజనాల కోసం కానీ మరణించలేదు. దేశ ప్రయోజనాల దృష్ట్యా, దేశ భద్రతా దృష్ట్యా దేశంలో తీవ్రవాదం రూపుమాపాలనే చర్యలో తీవ్రవాదుల చేతుల్లో హత్యకాబడినారన్నారు. ఆనాడు ఈ దేశానికే ఒక సంపన్న కుటుంబంగా ఉండి దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన కుటుంబం రాహుల్‌గాంధీది. అగర్భ శ్రీమంతుడిగా ఉండి కూడా దేశ స్వతంత్ర పోరాటంలో దేశంలో ఎవరులేని విధంగా 16 ఏళ్లు దేశం కోసంజులై జీవితం గడిపారు. మోడిగారు ఏ రోజైన దేశం కోసం జైలుకు వెళ్లిన దాఖలాలు ఉన్నాయా కనీసం నీ ఇంట్లో కుక్క అయిన ప్రాణ త్యాగం చేసిందా అని ప్రశ్నించారు. ఇలాంటి నేతలు చరిత్రను మరిపించే చర్యలు చేస్తున్నారు. దేశంలో రాహుల్‌కి వస్తున్న ఆదరణ జీర్ణించుకోలేక బిజెపి పార్టీ చేస్తున్న కుట్రలో భాగమన్నారు.

**-ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ....:** బీసీ బిడ్డ మా అందరి ఆప్తుడు మహేష్‌కుమార్ కి పిసిసి అధ్యక్షులుగా రావడం చాలా సంతోషమన్నారు. పదేండ్ల ప్రధానమంత్రి అయ్యే అవకాశం ఉన్న తీసుకొని గొప్ప కుటుంబం గాంధీ కుటుంబం మొత్తం కూడా దేశం కోసం ప్రాణత్యాగాలు చేసింది. రాహుల్‌గాంధీ అన్ని వర్గాల ప్రజల కష్టాలు స్వయంగా తెలుసుకోవడానికి కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జూడో యాత్ర చేసిన ఏకైక నేత రాహుల్‌గాంధీ బిజెపి నేతల వివాదాస్ప వ్యాలపై హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దేశం కోసం ప్రాణత్యాగాలు చేసే కుటుంబాన్ని టెర్రరిస్టుగా మాట్లాడే నాయకులకు సిగ్గుందా అన్నారు. మా కార్యకర్తలు ప్రతిసారి సహనం పాటించడం కుదరదు. రాహుల్‌గాంధీకి దేశ ప్రజల్లో వస్తున్న ప్రజాధరణ పట్ల నరేంద్రమోడీ, అమిత్‌షాలు చేస్తున్న కుట్ర అన్నారు. ప్రతి కాంగ్రెస్ సైనికులం రాహుల్‌గాంధీ ప్రాణానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మేయర్ గుండు సుధారాణి, పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణరావు, ఎమ్మెల్సీ బస్వరాజుసారయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**-భధకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు....:** హన్మకొండలోని శ్రీభద్రకాళి అమ్మవారిని టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపి కడియం కావ్యలను అమ్మవారిని దర్శించుకొని ప్రత్యే పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారిక పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజల అనంతరం అర్చకులు వారికి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు మహదాశీర్వచనం అందజేశారు.

**-సుబ్రహ్మణేశ్వర స్వామిని దర్శించుకుకున్న టిపిసిసి అధ్యక్షులు....:**గీసుగొండ మండలం ఊకల్ గ్రామంలో శ్రీనాగ సుబ్రహ్మణ్యశ్వరస్వామి వారిని పీసీసీ అధ్యక్షులు మహేష్కఉమార్‌గౌడ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌తో కలిసి పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.




## మహిళలు స్వయం శక్తితో ఎదగాలి

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

*శాయంపేట, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*



మహిళలు స్వయం శక్తితో ఎదగాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలం కొత్తగట్టు సింగారం గ్రామంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్, ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ సంయుక్తంగా నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి సౌజన్యంతో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఎమ్మెల్యే సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ఎదగాలని ఆకాంక్షించారు. ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్- వరంగల్ వారు చేస్తున్నటువంటి బీసీఐహెచ్‌ఎం ప్రాజెక్టు లోకల్ స్టేక్ హోల్డర్స్ కన్వర్జెన్సీ ప్రజ్వల్ మండలంలోని చేస్తున్నటువంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నటువంటి కార్యక్రమాలను భూసారాన్ని కాపాడి రసాయనిక ఎరువులను తగ్గించి నాణ్యమైన దిగుబి సాధించడం కొరకై అనేక కార్యక్రమాలు అభినందిస్తూ మండలంలోని గ్రామాలలో రైతుల క్షేత్రాలలో భూసార పరీక్షలు చేయించి భూసార పరీక్షల ఆధారంగానే ఎరువులు వేసుకొని నాణ్యమైన దిగుబడి సాధించే దిశగా రైతులందరు ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఫణిచంద్ర, స్పెషల్ ఆఫీసర్ ఏవో గంగజమున, ప్రజ్వల్, సీఈవో రామ్మూర్తి, ప్రాజెక్టు మేనేజర్ ఇన్నారెడ్డి, జాతీయ అకాడమీ కన్స్ట్రక్షన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అశోక్‌కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ మారెపల్లి బుచ్చన్న, మాజీ ఎంపిపి బాసాని చంద్రప్రకాష్, మాజీ జడ్పిటిసి చల్ల చక్రపాణి, మాజీ ఏఎంసి చైర్మన్ పోలెపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రుణమాఫీ పేరుతో రైతులను నిండా ముంచిన కాంగ్రెస్ డోకా సర్కార్

**-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

*పర్వతగిరి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*



వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని ఐఓబి బ్యాంక్‌కు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్వయానా వెళ్లి తమ శాఖ రుణమాఫీ వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఏవోబి పరిధిలో 600మంది రైతులు 6కోట్ల రూపాయల రుణం తీసుకుంటే కేవలం 200మంది రైతులకే కోటి 30లక్షల రూపాయలు మాత్రమే రుణమాఫీ అమలు అయ్యిందని బ్యాంకు సిబ్బంది తెలిపారు.వెంటనే జిల్లా కలెక్టర్‌కి ఫోన్ చేసి పర్వతగిరి మండల రైతులకు పూర్తిగా అన్యాయం జరిగిందని వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కి రైతు పక్షాన విన్నవించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ రైతు రుణమాఫీ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతన్నలను మోసగించడం తప్ప ఆచరణలో మాత్రం అమలు చేయలేదని అన్నారు.రైతుబంధు రాం రాం చెప్పి రైతు రుణమాఫీ పేరుతో అనేక ఆంక్షలు విధించి రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ది చెప్పాలని రైతన్నలకు సూచించారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గంటకో మాట,పూటకో మాట రోజుకో మాట మాట్లాడుతూ ప్రజాపాలన పేరుతో హామీలు ఇచ్చి రైతులను ప్రజలను సబ్బండ వర్గాలను మోసగిస్తున్నాడని అన్నారు.రాష్ట్రంలో సాగునీరు,తాగునీరు లేకుండా తెలంగాణ రాష్ట్రంను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు.రుణమాఫీ కానీ రైతులకు భారత రాష్ట్ర సమితి పక్షాన అండగా నిలబడుతుందని రైతులకు హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీలు మాడుగుల రాజు,కర్మిల్ల మోహన్ రావు, అమడగాని కాజు, బానోతు వెంకన్న, మాజీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రంగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమం

*పర్వతగిరి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

స్వచ్ఛత హీ సేవా 2024 కార్యక్రమంలో భాగంగా బుధవారం మాలోతు శంకర్ నాయక్ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు స్వచ్ఛతపైన అవగాహన కల్పించి మానవహారం నిర్వహించారు.అలాగే విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం పంచాయతీ కార్యదర్శులతో స్వచ్ఛత హీ సేవా 2024 కార్యక్రమంలో షెడ్యూల్ ప్రకారం రోజు వారిగా చేపట్టవలసిన కార్యక్రమాలు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో మాలోతు శంకర్‌నాయక్, ఎంపివో పాక శ్రీనివాస్, ఎంఎన్‌వో లింగారెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఏపివో సుశీల్ కుమార్, ఎస్‌బిఎం కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్టుషాపులపై చర్యలు తీసుకోవాలి

**-తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా**

**-హనుమకొండ జిల్లా కార్యదర్శి వరంగ సాంబయ్య**

*శాయంపేట, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

గ్రామాల్లో బెల్టు సాపులపై అధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా హనుమకొండ జిల్లా కార్యదర్శి వంగర సాంబయ్య డిమాండ్ చేశారు. అన్ని గ్రామాల్లో మధ్యం ఏరులై పారుతుందని ప్రతి గ్రామంలో పదుల సంఖ్యలో బెల్టు షాపులు ఉన్నాయన్నారు. కిరాణా షాపుల్లో సైతం ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా మధ్యం అమ్ముతున్నారని దీంతో మధ్యతరగతి కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని అన్నారు. సంబంధిత అధికారులు మామూళ్లు తీసుకొని మధ్యం బెల్టు షాపులు నిర్వహణకు సహకరిస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న బెల్టు షాపులు అన్నింటిని మూసివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ఆదాయంపై ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదన్నారు.

## సింగరేణి సివిల్ ఇంజనీర్ ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన రామ్‌చరణ్

*శాయంపేట, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*



శాయంపేట మండలంలోని పెద్ద కోడపాక గ్రామానికి చెందిన పల్నాటి పద్మ యుగేందర్ దంపతుల కుమారుడు పల్నాటి రామ్‌చరణ్ సింగరేణి సివిల్ ఇంజనీర్ పరీక్ష ఫలితాలలో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించాడు. రామ్ చరణ్ ఐఐటి బాంబేలో బిటెక్ సివిల్ ఇంజనీర్ పూర్తి చేశారు. సింగరేణి సవివిల్ ఇంజనీర్ 18 ఉద్యోగాలకు జులై 20న రాత పరీక్షలను నిర్వహించింది. ఇటీవల విడుదల చేసిన ఫలితాల్లో రామ్‌చరణ్ మొదటి ర్యాంకు సాధించి సివిల్ ఇంజనీర్ ఉద్యోగాన్ని కైవసం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగరీథలో ఇంజనీరింగ్ ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించిన పరీక్షలలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్గా రామ్‌చరణ్ ఉద్యోగం సాధించారు. రాబోయే రోజులలో సివిల్‌లో విజయం సాధించడమే తన ఏకైక లక్ష్యమని రామ్‌చరణ్ తెలిపారు. సివిల్ ఇంజనీర్ ఫలితాలలో స్టేట్ మొదటి ర్యాంకు సాధించి ఉద్యోగం సాధించిన రామ్‌చరణ్‌ను, అతని తల్లిదండ్రులకు స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామస్తులు అభినందించారు.

## టేస్కాబ్ చైర్మన్‌ను కలిసిన తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

*పర్వతగిరి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

హనుమకొండ జిల్లాలోని డిసిసి బ్యాంకు కార్యాలయంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావుని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య మర్యాపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకమును అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉల్లెంగుల యాదగిరి, గబ్బెట బాబు, మామిళ్ల సారయ్య, బోయిని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అడవి ధ్వంసం ..... దురదృష్టకరం !

**అడవిలో కాబట్టి చెట్లు విరిగాయి**
**ఊరిలో వస్తే ప్రాణ నష్టమే**
**జరిగిన నష్టం అంతుపట్టని విధంగా ఉంది**
**ఆ ఏరియాలో మళ్లీ ప్లాంటేషన్ పెంచుతారు**
**వన దేవతలను దర్శించుకున్న పొదెం**
**అటవీ అభివృద్ది సంస్థ చైర్మన్ పోదెం వీరయ్య వెల్లడి**

*మేడారం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:*

అడవి ధ్వసం కావడం తుఫాన్ సృష్టించిన బీభత్సం అని , ఇది దురదృష్టకరంగా మారింది. ఆ రోజు వచ్చిన పెను తుఫాన్ ప్రాణాంతకమైందని ప్రజలు భయపడ్డారు. ఇళ్లల్లో ఉండి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కు మన్నారని అటవీశాఖ సంస్థ చైర్మన్ పోదెం వీరయ్య అన్నారు. మేడారం సమీపంలో ఇటీవల తుఫాను ప్రభావానికి కూలి ధ్వంసమైన అడవిని సందర్శించారు. ఆయన వెంట అటవీశాఖ పీసీపిఎఫ్‌వోలు, సిసిఎఫ్‌వోలు, డిఎఫ్‌వో, ఎఫ్‌డివోలు ఉన్నారు. ధ్వంసమైన ఏరియాలో తిరిగి పరిశీలించారు.అడవిపై కాబట్టి సరిపోయిందని, ఇదే పరిస్థితిలో ఏవూరిలోనైనా వచ్చినట్లయితే మనుషులు, పశువులు మరణించి ఇండ్లు కూడా కొట్టకపోయేవని అన్నారు. ప్రకృతి మానవులపై దయ చూయించినట్లయింది.పొరుగు దేశాల్లో గ్రామాలకు, గ్రామాలే వరదల్లో మునిగిపోతున్నాయి. పెద్ద ప్రళయంగా మారుతుండటంతో లక్షలాది మంది జనాభా కొట్టుకు పోతున్నారు. మన రాష్ట్రంలో అలాంటివి లేకుండా పోయాయని అన్నారు. ఒక గోదావరి వరద తప్ప మనకు ఎలాంటి ఆపదలు లేవని అన్నారు.

**ఆ ఏరియాల్లో ప్లాంటేషన్ పెంచుతారు :**

అడవులు ధ్వంసమైన ఏరియాల్లో మళ్లీ ప్లాంటేషన్ పెంచుతారని రకరకాల మొక్కలను నాటుతారని, ప్రజలకు పండ్లను, నీడను ఇస్తూ చల్లటి వాతవరణాన్ని ఇచ్చే మొక్కలను పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని తెలిపారు. అడవులను కాపడే వంతు కేవలం ఉద్యోగులదే కాదని, ప్రజలు కూడా అందుకు దోహదపడాలని అన్నారు. చెట్లను రక్షించడం అందరూ భాద్యతగా తీసుకొని ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలని కోరారు. అడవుల్లో నాటిన చెట్లను కాపాడే బాధ్యత ఉండాలన్నారు. మావవుల మనుగడకు దోహదపడేవి చెట్లు కాబట్టి అడవులను కాపాటినట్లయితే అడవులు అన్ని రకాలుగా మనల్ని కాపాడుతాయని ఆయన అన్నారు.

వన దేవతలకు పొదెం మొక్కులు :

అటవీ అభివృద్ది సంస్థ చైర్మన్ పోదెం వీరయ్య వన దేవతలను బుధవారం దర్శిచుకొని మొక్కులు చెల్లించారు. మేడారాన్ని సందర్శించిన ఆయనకు పూజారులు, గిరిజనులు, ఎండోమెంట్ అధికారులు మర్యాధ పూర్వకంగా స్వాగతం పలికారు. చాలా కాలానికి అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ములుగు జిల్లాలోని మేడారం రావడం ఇదే ప్రథమం. ఆయను పలువురు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం, ములుగు జిల్లాల నాయకులు అధిక సంఖ్యలో హాజరైనారు.





# ఊరట్టం కాజ్‌వే పనుల్లో అవినీతి భాగోతం .... ?

**అవినీతికి ఆనవాలుగా మారిన ఐటిడిఏ పనులు**
**జాతర సమయంలో ఏనాడూ చూసినట్లు లేదు**
**ప్రతి జాతరలో కట్టడం 6 నెలలకే కూలిపోవడం**
**లక్షల నిధులను నీళ్లపాలు చేస్తున్న అధికారులు**
**భక్తులు మేడారం రావడంకోసం నిర్మిస్తున్న కాజ్‌వే**

*మేడారం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:*

ఊరట్టం కాజ్‌వే ఎప్పటికీ కూలడమేనా అనే విషయం ప్రశ్నార్ధకంగా మారింది. ఊరట్టం కాజ్‌వే పనుల్లో అవినీతి కాజ్‌వే బాగోతం చోటు చేసుకుందనే ఆరోపణలు వస్తున్నాయి. మేడారం వస్తున్న భక్తులు ఊరట్టంకు చేరుకొని జంపన్నవాగుపై కట్టిన కాజ్‌వే దాటడం కోసం కాజ్‌వేను నిర్మించారు. భక్తులు గద్దెలకు చేరుకోవడానికి ఈ కాజ్‌వే దోహదపడుతుంది. లక్షల రూపాయలు వెచ్చించి ఐటిడిఏ ద్వారా నిర్మించారు. పొరుగు జిల్లాలు, గోదావరి అవతల గ్రామాల భక్తులు అటవీ మార్గాల ద్వారా ఊరట్టం చేరుకుంటారు. అక్కడి నుండి సులువుగా గద్దెలకు వచ్చేంత వరకు దారిగా దోహదపడుతుంది. జాతర సమయంలో వేసిన కాజ్‌వే అనంతరం ఆరు నెలలకే వరద తాకిడికి కూలింది. పనులు చేస్తున్న సమయంలో ఐటిడిఏ ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించాలి. ఏనాడూ కాంట్రాక్టర్ చే స్తున్న పనులు పరిశీలించలేదు. అనతికాలంలోనే కూలిందంటే పనులు ఏ విధంగా ఉన్నాయో చూసే వారికి తెలుస్తుంది. అధికారులు చేతివాటం ప్రదర్శించడంతో ఆ పనులు పట్టించుకోలేదని తెలుస్తుంది. దీనిని బట్టి చూస్తే ఐటిడిఏ ద్వారా చేపట్టిన పనులన్నీ అవినీతిమయంగా ఉన్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. నాణ్యత లేని పనులతో లక్షల నిధులు నీళ్లపాటు చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ప్రతి జాతరలో ఈ విధంగా నిర్మించడం , జాతర అనంతరం వర్షాలకు కూలడం జరుగుతుంది. జిల్లా కలెక్టర్‌గానీ, ఐటిడిఏ పీవో గానీ ఊరట్టం కాజ్‌వేకు వెళ్లి పరిశీలిస్తే పనులు ఏ విధంగా ఉన్నాయో తెలుస్తుందని అంటున్నారు. భక్తుల కోసం చేపట్టిన పనులు ఈ విధంగా మారుతున్నాయి.



# ములుగు వార్త

## మృతురాలి కుటుంబానికి ఆర్ధిక సహాయం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ**

*గోవిందరావుపేట, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని కర్లపల్లి గ్రామంలోని బుధవారం గాంధర్ల సమ్మక్క



గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని గోవిందరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ పరామర్శించి వారికి 3000 రూపాయల ఆర్ధిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట కృష్ణ మాట్లాడుతూ వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తండా కృష్ణ, జాడి హనుమయ్య, గాంధర్లబాబు, దుర్గం సమ్మయ్య, వాసం బాబు, గాంధర్ల చందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పసరలో స్వచ్ఛతహి సేవా

**పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు**
**అవగాహన సదస్సు**
**ఎంపీడీవో జోహర్‌రెడ్డి**

*గోవిందరావుపేట, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :*

పసరలో బుధవారం సెయింట్ మేరీస్ స్కూల్ ఆవరణలో విద్యార్థినీ విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత పై గోవిందరావుపేట మండల ఎంపీడీవో జవహార్ రెడ్డి అధ్యక్షతన సెయింట్‌మేరీ స్కూల్ కరస్పాండెంట్ స్టీఫెన్ రెడ్డి



ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో జవహర్ రెడ్డి మాట్లాడుతూ, స్వచ్ఛతహి సేవా అవగాహన కల్పించారు. పిల్లలతో ప్లాస్టిక్ నిర్మూలన అవగాహన గురించి ప్లాస్టిక్ వలన భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందో అన్న విషయం గురించి ప్లాస్టిక్ వలన జరుగు పరిణామాల గురించి ప్లాస్టిక్ వలన జరుగు పరిణామాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు స్వచ్ఛత ప్రాధాన్యంపై అవగాహన కల్పించి క్విజ్ పోటీలను ఎస్సే రైటింగ్, డ్రాయింగ్ కాంపిటీషన్లు పెట్టి ఉత్తీర్ణత పొందిన పిల్లలకు బహుమతులు అందించినారు. ఈ కార్యక్రమంలో పుణెం శరత్, శ్వేత, అంజుమ్, కుమార్, రాజు, తదితరులు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఘన స్వాగతం

## -భారీగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు నియోజకవర్గ మండల కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని వారికి స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహేష్‌కుమార్ గౌడ్, పొన్నం ప్రభాకర్ పలు కార్యక్రమాలకు హుజురాబాద్ కమలాపూర్‌లోని ఇటీవల మృతి చెందిన మార్కెట్ కమిటీ చైర్మన్ మృతి చెందిన విషయంపై పరామర్శించడానికి వెలుచున్న క్రమములో ఇతర కార్యక్రమాలకు వెళ్తున్న సమయంలో మండల కేంద్రంలో కార్యకర్తలతో ముచ్చటించి పలు సమస్యలపై కార్యకర్తలు వారికి వివరించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, పీసీసీ మెంబర్ అశోక్ రెడ్డి, మాజీ అధ్యక్షులు సుకిన సంతాజి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి రాజేశ్వరరావు, యాదగిరి గౌడ్, తంగళ్ళపల్లి రమేష్, గొర్రె మహేందర్, డాక్టర్ రమేష్ బాబు, బత్తిని రవీందర్ గౌడ్, పాక రమేష్, శనిగల వెంకటేష్, ఈర రమేష్, అనిల్ కుమార్ అంబాల స్వామి, అంబాల రమేష్, నవీన్ కుమార్, దామెర కాంగ్రెస్ కార్యకర్తలు రామ్ సింగ్ రాజేందర్, కాదారి సుధీర్ కుమార్ మహేందర్ రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని ఘన స్వాగతం పలికారు.

# ఎల్కతుర్తిలో ఓపెన్ జిమ్ భూమి పూజ

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో ఆరోగ్యానికి ఓపెన్ జిమ్‌ను పొన్నం అనూప్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని, ప్రతిరోజు జిమ్ము లాంటివి చేసుకోవాలని, దీనికి సంబంధించిన ఓపెన్ జిమ్ కోసం రూ.4లక్షలను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, సంతాజి, డాక్టర్ రమేష్, సీనియర్ నాయకులు అనిల్ కుమార్, పాక రమేష్, రాజన్న గౌడ్, శనిగరం సాహు, శ్రీకాంత్, శనిగరం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వీరారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బుర్హాన్‌పెల్లి కాంగ్రెస్ కార్యకర్తలు

రాయపర్తి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :

రాయపర్తి మండలకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ మండల కార్యాలయంలో బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుర్హాన్‌పల్లి గ్రామానికిచెందిన ఇంతల వీరారెడ్డి గ్రామపార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా గ్రామ పార్టీ కార్యకర్తలు, నాయకులు వీరారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బుర్హాన్‌పల్లి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్‌గాంధీపై వ్యాఖ్యలకు నిరసనగా ధర్నా దిష్టిబొమ్మ దగ్ధం

రాయపర్తి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :



ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీపై ఢిల్లీ బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే తన్వీందర్‌సింగ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసనగా ఎమ్మెల్యే యశస్విని‌రెడ్డి ఆదేశాల మేరకు రాయపర్తి మండల పార్టీ అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాయపర్తి బస్టాండ్ ప్రాంగణంలో కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున ధర్నా నిర్వహించి బీజేపీ నాయకుల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈసందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ రాహుల్‌గాంధీపై బీజేపీ నేత తన్వీందర్‌సింగ్ చేసిన వ్యాఖ్యలపట్ల బీజేపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని, ప్రధాని మోడీకానీ, హోంశాఖ మంత్రి అమిత్‌షా కానీ ఈవిషయంలో కనీసం స్పందించలేదన్నారు. మహారాష్ట్ర శివసేన ఎమ్మెల్యే సంజయ్‌గైక్వాడ్ కూడా చేసిన అనుచిత వ్యాఖ్యలు ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలని, ఈవిషయాలపై దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చిందన్నారు. ఈ క్రమంలో జిల్లాకేంద్రంలో బీజేపీ నాయకులు శివసేన ఎమ్మెల్యే సంజయ్‌గైక్వాడ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తంచేసినట్లు తెలిపారు తమ నాయకుడిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖచ్చితంగా గుణపాఠం చెబుతామని వారిపై వారి పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్నానాయక్, సీనియర్ నాయకులు గబిట బాబు, ఉల్లింగల యాదగిరి, ముద్రబోయిన వెంకన్న, ఒకే సమ్మయ్య, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, చిర మల్లయ్య, ఉల్లెంఉగల నర్సయ్య, భిక్షపతి, పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సోడెపు శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు ప్రవీణ్, కోతి కళ్యాణి, గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేయూలో సింపోజియం

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్శిటీ అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈనెల 23న కేయూ సెనెట్ హాల్‌లో పదిసంవత్సరాల తెలంగాణ అభివృద్ధి సవాళ్లు సమస్యలపై సింపోజియం నిర్వహిస్తామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య హరగోపాల్ ప్రత్యేక అతిథిగా ఆచార్యకోదండరాం కీలకోపన్యాసులుగా, ఆచార్య నరసింహారెడ్డి మరొక అతిథి ఆచార్య పి.మల్లారెడ్డి హాజరవుతారని సింపోజియం అధ్యక్షులు ఆచార్య బి.సురేష్‌లాల్ తెలిపారు.

# సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

## - మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 18 :

సంక్షేమ విభాగంలో విధులు ఎంతో బాధ్యతాయుత మైనవని, సమర్థవంతంగా విధులు నిర్వహించాలని మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ అన్నారు. ఆయన బుధవారం ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు పర్సనల్ డిపార్ట్‌మెంటు సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అర్హతగల ఉద్యోగుల ప్రమోషన్‌పాలసీ అమలుకు పాటించాల్సిన నియమనిబంధనలు తెలియజేస్తూ నిర్ణీత కాలవ్యవధిలో ఆర్డర్లు ఇవ్వాలని అన్నారు. అనంతరం భవిష్యత్ సౌలభ్యం కొరకు ఉద్యోగుల వ్యక్తిగత, ఫ్యామిలీ ఫోటోలను సాప్ నందు భద్రపరుచుట కొరకు సకాలంలో గనుల సంక్షేమ అధికారులకు అందజేయాల్సిందిగా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో వెల్ఫేర్ ఆఫీసర్లు, పీవోఏలు, డిపార్టుమెంట్ల మినిస్ట్రీయల్‌స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాంటేషన్‌ను పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు

కరకగూడెం,ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సిసిఎఫ్ భీమా నాయక్, డిఎఫ్ఓ కృష్ణగౌడ్ ఎఫ్‌డిఓ సయ్యద్ మక్సూద్, బుధవారం కరకగూడెం మండలం రాయన పేట, పోలకమ్మతోగు బీట్‌లో 12 హెక్టార్స్‌లో కొత్తగా ప్లాంటింగ్ చేసిన వేప, నేరేడు,ఎర్రమద్ది.మర్రి,ఉసిరి తధితర మొక్కల తోటను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు పలు సూచనలు చేశారు.అటవీ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ ఉపేందర్,సెక్షన్ అధికారి వెంకటమ్మ,చిరుమళ్ల,రాయనపేట.బీట్‌కు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టు హౌసింగ్, వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా వల్లాల రమణ

హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:



ఐజెయు అనుబంధ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయుడబ్ల్యూజే) జర్నలిస్ట్ హౌసింగ్, వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా వల్లాల వెంకటరమణ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ ప్రకటించారు. హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామానికి చెందిన రమణ మూడు దశాబ్దాలకు పైగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్నారు. జర్నలిస్టు సంఘంలో గతంలో ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులుగా, సంయుక్త కార్యదర్శిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షునిగా పనిచేసారు. వివిధ పత్రికల్లో మీడియాలో పనిచేసిన రమణ ప్రస్తుతం మన తెలంగాణ దినపత్రిక ప్రత్యేక ప్రతినిధిగా కొనసాగుతున్నారు. తనను రాష్ట్ర కన్వీనర్గఆ నియమించడం పట్ల మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ప్రధాన కార్యదర్శి రాంనారాయణ, ఇతర యూనియన్ పెద్దలకు రమణ కృతజ్ఞతలు తెలిపారు. అందరిని కలుపుకొని సంఘం అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తానని పేర్కొన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, యూనియన్ పెద్దల సహకారంతో జర్నలిస్టుల హౌసింగ్ సంక్షేమానికి పాటుపడుతానని తెలిపారు. ఉమ్మడి జిల్లా నుంచి రాష్ట్ర కన్వీనర్‌గా నియమితులైన రమణకు వివిధ సంఘాల బాద్యులు సీనియర్ జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామపంచాయతీలలో ఓటర్ల జాబితా ప్రచరణ

## -అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి

హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త:



జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో ఆయా గ్రా పంచాయతీల వార్డుల వారిగా ఓటర్ల జాబితాను ప్రచురించడం జరిగిందని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్‌రెడ్డి అన్నారు. బుదవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గ్రామపంచాయతీల ఓటర్ల జాబితా, అభ్యంతరాల స్వీకరణ, తుది ఓటర్ల జబితా రూపకల్పనపై జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వారు గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా ప్రచురణ నోటిఫికేషన్ జారీ చేసిన క్రమంలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధలతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గురువారం మండల స్థాయిలో కూడా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలన్నారు. ఓటర్ల జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల ప్రతినిదులు సహకరించాలన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

## ఎస్ఐ రాజ్‌కుమార్

పినపాక, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని రాణించాలని ఇ.బయ్యారం సబ్ ఇన్స్‌పెక్టర్ రాజ్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని జానంపేటలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన బుధవారం సందర్శించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడల్లో సైతం ఉత్సాహంగా రాణిస్తే శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వెంకటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు పేరం వెంకటేశ్వర్లు, అత్తె లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల ప్రగతే రాష్ట్ర ప్రగతి

**- రూ.40కోట్ల అభివృద్ధి పనులు - మంత్రి సీతక్క**

**గంగారం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమని పంచాయతిరాజ్, స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. గంగారం మండలంలో రూ.40 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులకు మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్‌తో కలిసి బుధవారం ఆమె శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలను దాదాపుగా మండలలో రూ40 కోట్ల వ్యయంతో చేపట్టడం జరుగుతున్నదన్నారు. ఇందులో మండల కేంద్రం నుండి కామారం వరకు డబల్ రోడ్డు నిర్మాణానికి రూ.20 కోట్లు, కోమట్లగఊడెం పెద్ద రోడ్డుపై నూతన బ్రిడ్జి నిర్మాణం కొరకు రూ.3.5 కోట్లు , మర్రిగూడెం పెద్దవాగుపై బ్రిడ్జి నిర్మాణం కొరకు రూ.3.60 కోట్లు, దొరవారివేంపల్లి తారు రోడ్డు రెన్యువల్ పనులకు రూ.1.50 కోట్లు, వెంకమ్మగుంపు తారు రోడ్డు రెన్యువల్‌కు రూ.80 లక్షలు, బర్లగుంపు తారు రోడ్డు రెన్యువల్‌కు రూ.80 లక్షలు, కొడిశలమిట్ట నుండి పందిపంపుల గ్రామం వరకు తారు రోడ్డు నిర్మాణానికి రూ.5.20 కోట్లు మామిడిగూడెం నుండి మిర్యాలపెంట గ్రామానికి తారు రోడ్డు నిర్మాణం కొరకు రూ.1.50 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా



మండలంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను సీతక్క, బలరాంనాయక్‌లు పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని పెద్దఎల్లాపురంకు చెందిన బొల్లబయిన సారయ్య, మహాదేవునిగూడెంకు చెందిన శ్రీనివాస్, తుర్సం పద్మ, దొరవారి వేంపెల్లి గ్రామానికి చెందిన ఈక చంద్రయ్యలు ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్‌పార్టీ కొత్తగూడ, గంగారం మండలాల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సీతక్క అభిమానులు పాల్గొన్నారు.

## వెదురుతో వెయ్యి రకాల పరికరాల తయారి

**- వెదురు పేదవాడి కలప - ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవం**

**- జిల్లా ఉద్యాన,పట్టుపరిశమ్ర అధికారి మరియన్న**

**మహబూబాబాద్,సెప్టెంబర్18,ప్రభాతవార్త:** వెదురు అనేది పేదవాడి కలప అని జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ శాఖ జిల్లా అధికారి జినుగు మరియన్న అన్నారు. ప్రపంచ వెదరు దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా కార్యలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వెదరును పచ్చబంగారం, ప్రజల స్నేహితుడు అని కూడా అంటారన్నారు. వెదురు సాగుతో కులవృత్తులకు ఎంతో మేలు కలుగుతుందని ప్లాస్టిక్‌కు ప్రత్యమ్నాయంగా వెదురుతో వెయ్యి రకాల పరికరాలను తయారుచేసి పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చన్నారు. వెదురు బొగులకు కూరగాయల సాగుకు కూడా ఉపయోగించ వచ్చన్నారు. సాగు ద్వారా భూతాపానికి కారణమైన కార్బన్‌డైఅక్సైడ్‌ను వాతావరణం నుండి తొలగించవచ్చన్నారు. వెదురును బౌండరీ ప్లాంటేషన్‌గా నాటడం వలన సహాజసిద్ద కంచెగా ఉండి పంటలకు రక్షణగా ఉంటుందన్నారు. గట్లపై నాటడం వలన సారవంతమైన నెలకొట్టుకపోదని ఈ పంటకు



చీడపీడలు కోతులు, కుక్కల బెడద లేదన్నారు. ఈ వెదురు సాగుకు ప్రభుత్వం ఎకరానికి బ్లాక్ ప్లాంటేషన్ సాగుకు మూడు సంవత్సరాలలో రూ.20వేలు, పొలం గట్లపై సాగుకు 15,600 రాయితీ కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పి.మురళి, విజయచంద్ర, కె.రాజు, శ్రీనివాసరావు, అరుణ, ఉద్యానశాఖ తదితరులు పాల్గొన్నారు.

# మేదరి కులస్థులు అన్ని రంగాల్లో రాణించాలి

**- ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మేదరులకు ప్రాధాన్యత కల్పించాలి..**

**- భూపాలపల్లి, కాటారంలో వెదురు డిపోలను ఏర్పాటు చేయాలి..**

**- మేదరి సంఘం జిల్లా అధ్యక్షులు గైని రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది పృధ్వీ**

**- జిల్లాలో ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలు**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి:** మేదరి కులస్థులు అన్ని రంగాల్లో రాణించాలంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మేదరి కులస్థులకు అధిక ప్రాధాన్యత కల్పించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేదరి సంఘం అధ్యక్షులు గైని రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది పృధ్వీలు అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం జిల్లా కేంద్రంలో ప్రపంచ వెదురు బొంగుల దినోత్సవ వేడుకలను, మేదరి కులస్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మేదరి కులస్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో వెదురు కంకకు టెంకాయలు కొట్టి పలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అదేవిధంగా జిల్లా అధికారులకు వినతి పత్రాలను సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..మేదరి కులస్థులు ఐక్యతతో ఉండి హక్కుల సాధనకు పాటుపడాలని అన్నారు. అందుకుగాను అన్ని మండలాల నాయకత్వం సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. ఈప్రాంతంలో వెదురు కులవృత్తితో ఆధారపడి జీవించే వారు చాలా మంది ఉన్నారని, వారి జీవితాలు దుర్భర స్తితిలో ఉన్నాయని తెలిపారు. వారిని ప్రభుత్వం గుర్తించి చేయూతనివ్వాలని కోరారు. అదేవిధంగా జిల్లాలో ఎంతోమంది మేదరులు ఇండ్లులేని వారు ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మీ పథకంలో ఇండ్లులేని వారిని గుర్తించి వారికి మొదటి విడతలోనే ఖచ్చితంగా గృహలక్ష్మీ ద్వారా ఇండ్లు మంజూరయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. అటవీశాక ఆధ్వర్యంలో జిల్లాలోని సమీప అడవుల్లో వెదురును అధికంగా పెంచేలా ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారికి వెదురు ముడిసరుకు లభ్యం కాకా ఇతర రాష్ట్రాల నుండి అధిక వ్యయంతో





వెచ్చించుకొని జీవనం గడుపుతున్నారని, దీంతో వారికి చేతినిండా పని లేకుండా పోతుందని అన్నారు. కావున ప్రభుత్వం గుర్తించి సబ్సిడీ తరహాలో కులవృత్తి పనులు చేసుకునేప నిరుపేద ప్రతి మేదరి కుటుంబానికి ఉచితంగా 3వేల బొంగులను అందించేలా చర్యలు చేపట్టి ఆదుకోవాలన్నారు. దీంతో కొంతమేరకు వారి జీవితాల్లో ప్రగతి సాధ్యమవుతుందని కోరారు. ప్లాస్టిక్ బూతానికి స్వస్తి పలికి పర్యావరణానికి హానీ కలగని వెదురును ప్రోత్సహించేలా ప్రభుత్వం దిశానిర్దేశం చేయాలని కోరారు. అలాగే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి, కాటారంలో వెదురు డిపోలను ఏర్పాటు చేసి మేదరి కులస్థులను ఆదుకోవాలని కోరారు. ప్రతి ఒక్క మేదరి కుటుంబానికి వృత్తిపరంగా అటవీశాఖ ఆధ్వర్యంలో గుర్తింపు కార్డులను అందజేయాలని కోరారు. అంతకముందు జిల్లా లీగల్ అడ్వయిజరన రేపాల సంతోష్ కుమార్ సౌండ్ మైక్ బాక్స్‌ను జిల్లా మేదరి సంఘంకు బహుకరించారు. ఈసందర్భంగా జిల్లా మేదరి సంఘం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. కార్యక్రమంలో మేదరి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పాడి రాజయ్య, ముఖ్య సలహదారులు కూచనపల్లి రాజయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ పిల్లి రాయలింగు, జిల్లా ప్రచార కార్యదర్శి రేపాల శంకరయ్య, జిల్లా లీగల్ అడ్వైజర్ రేపాల సంతోష్ కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి శేర్ల రమేష్, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రేపాల వేణు గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల రాజు, మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాల వెంకటమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు పాడి సరోజన, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలువేరు శ్రీధర్, కాటారం మండల ప్రధాన కార్యదర్శి మధిర రమేష్, కోశాధికారి రేపాల రాజేశ్వర్, భూపాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి మసున సంపత్, కోశాధికారి పట్నూరి శేఖర్ బాబు, మల్హార్‌రావు మండల అధ్యక్షులు రేపాల రమేష్, ప్రధాన కార్యదర్శి రేపాల రాజశేఖర్, రేపాల సారయ్య, గణపురం మండల అధ్యక్షులు చందా ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కూచనపల్లి శ్రీధర్, దీకొండ కర్ణాసాగర్, మధిర వెంకటేశ్వర్లు, చందా రాజు, కొంటు లింగయ్య, మహిళా నాయకురాల్లు, తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశం ప్రపంచానికి పూజా గది

### నైమిశారణ్య పీఠాధిపతి



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** భారతదేశం ప్రపంచానికి పూజ గది వంటిది అని పీఠాధిపతి శ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి అన్నారు. బుధవారం రోజున తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన వీరభద్ర దేవస్థానానికి విచ్చేసిన పిఠాధిపతికి ఆలయ ఈవో కిషన్‌రావుతో పాటు అర్చకులు పూర్ణకుంభ ద్వారా స్వాగతం పలికి వీరభద్ర స్వామికి అభిషేకం చేసిన ఆలయ ప్రాంగణంలో ఏకబిల్వం మొక్కను నాటిన అనంతరం పీఠాధిపతి శ్రీ శివ లీల విలాస ప్రవచనంలో భాగంగా మాట్లాడుతూ శివుడు ఐశ్వర్య కారకుడని ఆలయ కారకుడని కాలాతీతుడని విశ్వవ్యాప్తంగా ముక్కంటి కన్నులు కలిగినవాడని తప్పించుకోవడం సాధ్యం కాదని అన్నారు. మనుషుల్లో చీకటి స్వరూపాన్ని తొలగించి నిదర్శన స్వరూపమే శివరాత్రి తత్వమని ఒక్క శివరాత్రిని శ్రద్ధగా నిర్వహిస్తే ఈశ్వరుడు పాపపుణ్యాల ఫలితమును జీవుడు అనుభవించే వందల జన్మల్లో ఒక జన్మని తగ్గిస్తాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు రాజయ్య ముఖ్య అర్చకుడు రాంబాబు అర్చకులు శ్రీకాంత్, రమేష్, సందీప్, వినయ్ శర్మ, వీరభద్రయ్య, గురు ప్రసాద్, ఆలయ సిబ్బంది రవీందర్, నారాయణరావు, శ్రీధర్, అటెండర్ రాజ్‌కుమార్, భిక్షపతి భక్తులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలుకు ప్రణాళిక సిద్ధం చేయాలి

**- రాష్ట్ర సివిల్‌సప్లైస్ ప్రిన్సిపల్ సెక్రటరీ డీఎస్.చౌహాన్**

**జనగామ టౌన్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** 2024-25 ఖరీఫ్ సీజన్‌లో వరిధాన్యం కొనుగోలుకు ప్రణాళిక సిద్ధం చేయాలని రాష్ట్ర సివిల్‌సప్లైస్ ప్రిన్సిపల్ సెక్రటరీ డీఎస్.చౌహాన్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో హైదరాబాద్‌నుంచి ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రణాళికపై జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, సంబంధిత ధాన్యం కొనుగోలు అధికారులు, సివిల్‌సప్లయ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ చౌహాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో 143లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అంచనా వేయడం జరిగిందని 89లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. జిల్లాస్థాయి అధికారులు ధాన్యం కొనుగోళ్లకు ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లకు కావాల్సిన గన్నీబ్యాగులు సిద్ధంగా ఉంచుకోవాలని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా ధాన్యం రాకను బట్టి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సరిపడ టార్పాలిన్‌లు, తేమశాతాన్ని గుర్తించే మాయిశ్చర్ మిషన్‌లు, వేయింగ్ మిషన్‌లు సిద్ధం చేసుకుంటూ ధాన్యం నిల్వలకు సామర్థ్యం గల గోదాంలను ముందుగానే గుర్తించాలని, వాతావరణం దృష్టిలో పెట్టుకుని తగిన భద్రత ఉన్నచోటనే కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ విధులు కేటాయించే సిబ్బందికి సన్నరకం ధాన్యంను గుర్తించేందుకు శిక్షణ ఇప్పించాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ వివరిస్తూ జిల్లాలో 4,74,950మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా వేశామని, 2లక్షల 5వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు 180కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. 51లక్షల గన్నీబ్యాగులు అవసరం ఉన్నందున ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, సుమారు 60మిల్లులు పాల్గొననున్నాయని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీవో వసంత, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ హతీరాం, జిల్లా పౌరసరఫరాల అధికారి సరస్వతి, జిల్లా సహకార శాఖ అధికారి రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# టిపిసిసి అధ్యక్షులను ఘనంగా సత్కరించిన మాజీ ఎమ్మెల్సీ



పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యేలు



**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర నూతన టిపిసిసి అధ్యక్షులుగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పదవీ బాధ్యతలు స్వీకరించి మొట్టమొదటి సారిగా వరంగల్ నగరానికి విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు శ్రీభద్రకాళి దేవస్థానంలో వారికి ఘనస్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొండా మురళీధర్‌రావు ఆయనను ఘనంగా సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. అనంతరం చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అధ్యక్షులు మహేష్ గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి నూలుదండతో సన్మానించారు. వరంగల్ కొత్తవాడ నేతన్నలు తయారు చేసిన చేనేత కార్పొట్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మడిపెల్లికృష్ణగౌడ్, ఎండి.అయూబ్, కొత్తపల్లి శ్రీనివాస్, కొడెం శివ, దాసరి రాజశేఖర్, చిలుక శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు ఓ సైద్ధాంతిక ఉద్యమం

బిజెపి పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు





**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలో బుధవారం బిజెపి మెదక్ ఎంపి రఘునందర్‌రావు పర్యటించారు. విశేష్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి సభ్యత్వ నమోదు కోసం వరంగల్ జిల్లాకు విచ్చేశారు. ఆయనకు వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, జిల్లా బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మొదటగా భద్రకాళి అమ్మవారి ఆలయానికి చేరుకున్న రఘునందన్ రావుకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని పలు వ్యాపారవేత్తలు, వైద్యులు, పెద్దలు పలువురు ప్రముఖులను కలిసి సభ్యత్వ నమోదు చేయించారు 34వ డివిజన్ 35వ డివిజన్ శివనగర్, 36వ డివిజన్ చింతల్ ప్రాంతాలతో పాటు 18వ డివిజన్ లేబర్ కాలనీలో పలువురిని కలిసి బిజెపి సభ్యత్వ నమోదు చేయించారు. అనంతరం ఎస్ఎస్‌కె సమాజ్ మట్టెవాడలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ అమెరికా పర్యటనలో భారత దేశం, ప్రజాస్వామ్యం పట్ల భారత ప్రజలను అవమానించేలా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. సిక్కుల ఊచకోత కోసిన పార్టీ కాంగ్రెస్ అని, రాహుల్ గాంధీ గురించి తప్పుగా మాట్లాడింది ఆ పార్టీ నుంచి వ్యక్తులే కాని తాము కాదని అన్నారు. రాజకీయాలకు రావాలంటే యువత భయపడుతున్నారని, కొత్తబిచ్చగాడి మాదిరిగా కౌశిక్ రెడ్డి వ్యవహారం ఉందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో బండి సంజయ్‌పై, నాపై దాడులు గురించి కేటిఆర్ అపుడు ఎందుకు మాట్లాడ లేదని ప్రశ్నించారు. అలాగే సభ్యత్వ నమోదు గురించి మాట్లాడుతూ గణాంకాలు, అంకెలు కానది, పూర్తిస్థాయి సైద్ధాంతిక ఉద్యమం అని ఎంపి అన్నారు. సభ్యత్వ నమోదును పవిత్ర కార్యంగా భావించాలని, వేడుకగా మార్చాలని అన్నారు. బిజెపి కార్యకర్తల మనోభావాలు దేశభక్తితో ప్రేరణ చెందాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడో రోజున కూడా సాగిన నిమజ్జనం

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** వరంగల్ నగరంలోని వినాయక నిమజ్జన వేడుకల ఘట్టం మూడో రోజు కూడా కొనసాగింది. నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈనెల 16న నిమజ్జనోత్సవాలు ప్రారంభం కాగా మంగళవారం తెల్లవారు జాము వరకు కూడా వేడులు కొనసాగాయి. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మొదటి రోజు నిమజ్జనోత్సవంలో దాదాపు 5వేల విగ్రహాలపైనే నిమజ్జనం జరిగి ఉంటుందని అంచనా. 11వ రోజు ముగించుకుని బుధవారం నిమజ్జన కార్యక్రమంలో భాగంగా 28వ డివిజన్‌లో కార్పొరేటర్ గండె కల్పన నవీన్, ఫ్రెండ్స్ యూనిట్ ఆధ్వర్యంలో బంగారు వర్ణంతో గణనాధుని ఊరేగింపు రథం అలంకరణ ఆకట్టుకుంది. పట్టణ వీధుల్లో ఊరేగించి దేశాయిపేట్ చిన్నవడ్డెపల్లి చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఈకార్యక్రమంలో యూనిట్ నిర్వాహకులు బొడ్డు రవీందర్, గండె లక్ష్మి నారాయణ, సభ్యులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.





## డివిజన్ల అభివృద్ధిలో బల్దియా విఫలం

మాజీ ఎమ్మెల్యే నన్నపునేని

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** వరంగల్ తూర్పు నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా డివిజన్లను క్షేత్రస్థాయిలో అభివృద్ధి చేయడంలో బల్దియా పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. బుధవారం 40వ డివిజన్లలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనలను పూర్తి చేయడంలో బల్దియా అధికారులు విఫలం చెందినందుకు గాను ఉద్యమనేత 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ వద్ద నిర్వహించిన ప్రజా నిరసన దీకు మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దిడ్డికుమార స్వామి, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## నడికూడ ప్రాథమిక పాఠశాలకు భవనం కేటాయించాలి



ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్

**నడికూడ,ప్రభాతవార్త:** ధర్మసమాజ్ పార్టీ మండల కమిటి ఆద్వర్యంలో స్టడీ టూర్ అబ్జర్వేషన్‌లో భాగంగా నడికూడ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను బుదవారం సందర్శించారు.ఇందులో భాగంగా జిల్లా అద్యక్షులు మంద రమేష్ మాట్లాడుతూ గతంలో ప్రాథమిక పాఠశాల ఉంది కాని దానిని 2018లో ఎంపిడిఓ కార్యాలయానికి కెటాయించి ప్రాథమిక పాఠశాలను హైస్కూల్‌కు క్లబ్ చేయడం జరిగింది.సంవత్సరం లోపు తిరిగి పాఠశాలకు ఇస్తామని హామీ ఇచ్చారు కాని నేటికి 6 సంవత్సరాలు అవుతున్న పాఠశాలకి బిల్డింగ్ కెటాయించకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.కనీస వసతులు లేక 120 మంది ఉన్న విద్యార్థుల సంఖ్య 40 కి తగ్గిపోయిందన్నారు.పరకాల ఎమ్మెల్యే చొరవ తీసుకొని ఎంపిడిఓ కార్యాలయానికి నూతన భవనాన్ని త్వరగా నిర్మించి ప్రస్థుతం ఉన్న భవనాన్ని తిరిగి పాఠశాలకు కెటాయించి విద్యాభివృద్ధికి తోడ్పడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ చుక్క రత్నాకర్,మండల కమిటి నాయకులు బుస్స తిరుపతి,మేకల ప్రవీణ్,కొమ్ము అకిల్ తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం తగదు

- సమగ్ర వివరాలతో నివేదిక అందించండి - బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే

పట్టణ ప్రణాళిక అధికారలుతో సమీక్ష

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** విధి నిర్వహణలో నిర్లక్ష్యం తగదని, జవాబుదారీ తనం అవసరం అని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పట్టణ ప్రణాళిక విభాగంఅధికారులతో పలు అంశాలపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో కమిషనర్ సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ నాలాలు, చెరువులు, బఫర్ జోన్లు, ఎఫ్‌టిఎల్‌లో ఉన్న నిర్మాణాలతో పాటు కార్పొరేషన్ పరిధిలో ఉన్న పార్కుల సమాచారం ప్రభుత్వం ఆస్తుల సంబంధిత సమాచారంతో పాటు నగర వ్యాప్తంగా 66 డివిజన్‌లో క్షేత్రస్థాయిలో పర్యటించి పక్కా గృహాలు, బిపిఎల్ గృహాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి సమగ్ర వివరాలను నమోదు చేసి నివేదికను అందజేయాలని, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పురోగతి సంబంధిత అంశాలను ఇన్‌ఛార్జి కమిషనర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం వారికి నిర్ధేశించిన ఫీజు చెల్లించేలా చూడాలని, ఇందుకు దశల వారీగా ఫైల్ పురోగతి సమాచారంపై టౌన్‌ప్లానింగ్ సిబ్బందికి అవగాహన అవసరం అని బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రకటన బోర్డుల రెన్యూవల్ నోటీసుల జారీ, అనుమతుల అందజేత తీరును ఇన్‌ఛార్జి సిపిని కమిషనర్ అడిగి తెలుసుకన్నారు. ప్రజావాణిలో పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన ఫిర్యాదులు పదేపదే సమస్యలు పునరావృతం ఎందుకు అవుతున్నాయని ప్రశ్నించారు. వాటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసిపిలు శ్రీనివాసరెడ్డి, ఇర్షాద్, టిపిఎస్‌లు అనిల్, రజిత, రోజారెడ్డి, శ్రీకాంత్, టిపిబిఓలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలి

**- అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*తరిగొప్పుల, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :* స్వచ్ఛతాహీ సేవ-2024కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల పిల్లలతో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. విద్యార్థిని విద్యార్థులచే మానవహారం ఏర్పాటు చేసి స్వచ్ఛతకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల పిల్లలకు స్వచ్ఛతాహీ కార్యక్రమాలపై వ్యాసరచన, చిత్రలేఖనంతోపాటు వక్తృత్వ పోటీలను నిర్వహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులచే అన్నారు. పాఠశాలలో మరుగుదొడ్లను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సెప్టెంబరు 17నుంచి



అక్టోబరు 2వ తేదీ వరకు స్వభావ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛతలను పక్షోత్సవాలుగా చేపడుతున్నందున గ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. తడి పొడి చెత్త సేకరణపై పంచాయతీ సెక్రటరీని అడిగి తెలుసుకున్నారు. చెత్త వేస్తున్న ప్రదేశాలను గమనించాలని ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, పారిశుధ్య పనులు నిర్వహించే గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రమాద బీమా తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగేశ్వరచారి, ఎంపీడీవో దేవేందర్, ఎంపీవో మాలతి, జడ్ పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు రవీందర్, పంచాయతీ సెక్రటరీ భాగ్యలక్ష్మీ, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు, మహిళా సంఘాలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాలు

*పాలకుర్తి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో డిపార్ట్మెంట్ ఆఫ్ డ్రింకింగ్ వాటర్, సానిటేషన్, మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ఆదేశానుసారం స్వచ్ఛతా హీ సేవ 2024పక్షోత్సవాలు ఈనెల 17నుంచి అక్టోబరు 2వ వరకు జరుగుతున్న నేపథ్యంలో ఏపీ గ్రామీణ వికాస్‌బ్యాంక్ వారి ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవ 2024కార్యక్రమం మండలంలోని గవర్నమెంట్ ఆస్పత్రిలో నిర్వహించి శ్రమదానం ద్వారా ఆస్పత్రి పరిసరాలను శుభ్రం చేశారు. జేసీబీ ద్వారా చెట్లను తొలగించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో రాములు పాల్గొని మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ స్వచ్ఛతా హీ సేవా లో భాగం అయ్యి వారివారి ఇంటి పరిసరాలను, గ్రామాలను శుభ్రపర్చుకొని ఈ దేశాన్ని క్లీన్ ఇండియాగా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీజీవీబీ పాలకుర్తి బ్రాంచ్ మేనేజర్ సమీర్‌కుమార్, విడ్స్ ఫైనాన్సియల్ లిటరసీ కౌన్సిలర్స్ పసులాది ప్రశాంత్, బీరెల్లి రవివర్మ, బ్యాంకు సిబ్బంది చాట్ల శ్రీను, భరత్, ఆస్పత్రి సిబ్బంది, కృష్ణ, పాలకుర్తి గ్రామ పంచాయతీ సెక్రటరీ వెంకటచారి, సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మల దగ్ధం

*జనగామ టౌన్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :*



ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీపై ఢిల్లీ బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే తన్వీందర్‌సింగ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసనగా జనగామ జిల్లాకేంద్రంలో డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్‌నాయకులు బీజేపీ నాయకుల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. రాహుల్‌గాంధీపై బీజేపీ నేత తన్వీందర్‌సింగ్ చేసిన వ్యాఖ్యలపట్ల బీజేపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని, ప్రధాని మోడీకానీ, హోంశాఖ మంత్రి అమిత్‌షా కానీ ఈవిషయంలో కనీసం స్పందించలేదన్నారు. మహారాష్ట్ర శివసేన ఎమ్మెల్యే సంజయ్‌గైక్వాడ్ కూడా చేసిన అనుచిత వ్యాఖ్యలు ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలని, ఈవిషయాలపై దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చిందన్నారు. ఈ క్రమంలో జిల్లాకేంద్రంలో బీజేపీ నాయకులు శివసేన ఎమ్మెల్యే సంజయ్‌గైక్వాడ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తంచేసినట్లు తెలిపారు తమ నాయకుడిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖచ్చితంగా గుణపాఠం చెబుతామని వారిపై వారి పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, జనగామ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు లింగాల నర్సి రెడ్డి, జిల్లా యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్‌యాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర మేడ శ్రీనివాస్, జమాల్‌షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు

*పాలకుర్తి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీని ఢిల్లీ బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే తన్వీందర్‌సింగ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసనగా నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం.యశస్వినిరెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్‌నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిగౌడ్ ఆధ్వర్యంలో చౌరస్తాలో బీజేపీ నేత నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రాహుల్‌గాంధీపై బీజేపీ నేత తన్వీందర్‌సింగ్ చేసిన వ్యాఖ్యలపట్ల బీజేపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని, ప్రధాని మోడీకానీ, హోంశాఖ మంత్రి అమిత్‌షా కానీ ఈవిషయంలో కనీసం స్పందించలేదన్నారు. మహారాష్ట్ర శివసేన ఎమ్మెల్యే సంజయ్‌గైక్వాడ్ కూడా చేసిన అనుచిత వ్యాఖ్యలు ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలని, ఈవిషయాలపై దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చిందన్నారు. తమ నాయకుడిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖచ్చితంగా గుణపాఠం చెబుతామని వారిపై వారి పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోవాలన్నారు. రాహుల్‌గాంధీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఈసందర్భంగా డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు జలగం కుమార్, మాజీ ఎంపీపీ గడ్డం యాకసోమయ్య, పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి పన్నీరు వెంకన్న, పెనుగొండ రమేష్,మాజీసర్పంచ్ వీరమనేని యాకాంతరావు, మూల వెంకటేశ్వర్లు, బండి కొండయ్య పార్టీ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## 23న బీఎస్ఎన్ఎల్ వినియోగదారుల అవగాహన సదస్సు

*జనగామ టౌన్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాలోగల అన్ని టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌ల పరిధిలోని లాండ్‌లైన్, బ్రాడ్‌బ్యాండ్, ఫైబర్ టు హోం, మొబైల్ వినియోగదారులకు ఈనెల 23 (సోమవారం) ఉదయం 10గంటలకు టెలిఫోన్ ఎక్స్ చేంజ్ ఆవరణలో వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు బీఎస్ఎన్ఎల్ జనగామ సబ్ డివిజనల్ అధికారి చంద్రగిరి ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా వినియోగదారులకు మొబైల్ రేడియేషన్, సైబర్‌నేరాలు, నకిలీ మోసపూరిత కాల్స్, సందేశాలపై అవగాహనతోపాటు బీఎస్ఎన్ఎల్ 4జి ఆధునీకరణ, ప్రాజెక్టు, కొత్త ఓఎల్‌టీలు, బీఎస్ఎన్ఎల్ మొబైల్, బ్రాడ్‌బ్యాండ్ సేవలపై సలహాలు, సూచనలు, ఫిర్యాదులు స్వీకరించబడుతాయని తెలిపారు. ఈ సమావేశంలో బీఎస్ఎన్ఎల్ డీజీఎం, ఏజీఎం, ట్రాయి అధ్వయిజరీ మెంబర్, అధికారులు పాల్గొంటారని తెలిపారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు పాలకుర్తి జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని గాయత్రి

*పాలకుర్తి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో ఈనెల 11న జరిగిన జనగామ జిలానస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాలకుర్తి జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని ధరావత్ గాయత్రి 60మీటర్ల విభాగంలో మొదటిస్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి తెలిపారు. రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు ఈనెల 19వ తేదీన హైదరాబాద్‌లో జరుగుతాయని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మామిండ్ల సోమల్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థిని ఉపాధ్యాయ బృందం ఒరుగంటి రమేస్, బలరాం, వెంకటయ్య, మాలతి, అశోక్, నరసింహమూర్తి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆనంద పరవశంతో లడ్డూ వేలం పాట

### గణపతి లడ్డును అందుకున్న కరీంనగర్ వైద్యురాలు

*నల్లబెల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని యువ భారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుదవారం లడ్డూ వేళం పాట ఆనంద పరవశాల మధ్య కొనసాగింది. అన్ని చోట్ల వినాయక నవరాత్రులు జరగగా యువ భారతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాత్రం 11 రోజుల పాటు గణపతి నవరాత్రులను నిర్వహించి లడ్డు కలశం వెళం పాట నిర్వాహకులు కొనసాగిస్తారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ పట్టణానికి చెందిన డాక్టర్ స్వప్న సురేష్‌లు 23500 రూపాయలతో వేళం పాటలో ఈ గణపతి లడ్డూను దక్కించుకున్నారు. అనంతరం స్వప్న తల్లిదండ్రుల స్వగ్రామమైన మండల కేంద్రానికి చెందిన కోటగిరి నారాయణ దంపతులకు నిర్వాహకులు లడ్డును అందజేశారు. అనంతరం భారీ గణపతి శోభయాత్ర మండల కేంద్రంలోని పురవీదులలో శాంతియుతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు తడుక వినయ్‌గౌడ్, సభ్యులు జక్కుల హరీష్, సుదగాని ప్రమోద్, కడియాల విజయ్, కామగోని దిలీప్, లోకేష్, ఇందు, భరత్, ఉదయ్, త్రినేష్, సాయిచంద్, అరుణ్, సురేష్, మహేష్, గ్రామస్తులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# దోపిడి విముక్తికి ఎర్రజెండా పోరాటాలే ప్రత్యామ్నాయం

నర్సంపేట, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికి దోపిడి విముక్తికి ఎర్రజెండా పోరాటాలే ఏకైక ప్రత్యామ్నాయమని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి అన్నారు. బుధవారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ఎంసిపిఐయు ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులను స్మరిస్తూ కాగడాలు కొవ్వొత్తులతో నర్సంపేట పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అసెంబ్లీ టైగర్ అమరజీవి మద్దికాయర ఓంకార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ




భూమి భుక్తి వెట్టిచాకిరి విముక్తి కోసం నైజాం నవాబుకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సుమారు అయిదు సంవత్సరాల పాటు సుధీర్ఘంగా జరిగిందని ఈ క్రమంలో అప్పటి నెహ్రూ ప్రభుత్వం నైజాం రజాకార్లకు అండగా నిలిచి ప్రజా ఉద్యమకారులపై నిరంకుశంగా కాల్పులు జరుపుతూ అణచివేత చర్యలకు పాల్పడి వేలాదిమంది ప్రాణాలను పొట్టన పెట్టుకున్నారని చివరకు ప్రజా తిరుగుబాటుకు నైజాం నవాబు తలవంచకు తప్ప లేదన్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ వాయువులు కొన్ని ప్రజా అనుకూల చట్టాలు సాధించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుధ, డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్, సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, కలకొట్ల యాదగిరి, జన్ను రమేష్, డివిజన్ నాయకులు హనుమాండ్ల రమేష్, గజవెల్లి జగపతి, రవి, జన్ను జమున, గడ్డం స్వరూప తదితరులతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.




నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## ఎమ్మెల్యేకు 9కేజీల లడ్డు ప్రసాదాన్ని అందించిన ఇండియన్స్ యూత్ అసోసియేషన్



నర్సంపేట, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

ఇండియన్స్ యూత్ అసోసియేషన్ వారు నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 9 రోజులు పూజలు అందుకున్న గణపతి లడ్డు ప్రసాదాన్ని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డికి 9కేజీల లడ్డు ప్రసాదాన్ని ఇండియన్స్ యూత్ అసోసియేషన్ వారు అందించారు.

## వ్యవసాయ అధికారిని కలిసిన కమిటీ

నల్లబెల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



నల్లబెల్లి మండల వ్యవసాయా అధికారి శశికాంత్‌ను బుధవారం ఫర్టిలైజర్స్ అసోసియేషన్ కమిటీ మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా కమిటీ అధ్యక్షులు కాసం మదన్మోహన్‌రెడ్డి, కార్యదర్శి ఎండి హైమద్, కోశాధికారి మామిండ్ల శ్రీనివాస్‌లు వ్యవసాయాధికారికి శాలువా కప్పడంతో పాటు పూలబోకెను అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రైతులు కొనుగోలు చేసిన ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్‌కు సంబంధించిన రశీదును తప్పనిసరిగా అందించాలని ఆయన పేర్కొన్నారు. రోజువారి స్టాకు రిజిస్టర్‌ను తప్పనిసరిగా రాసి ఉంచాలన్నారు. ఉన్నతాధికారులు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం షాపులను నిర్వహించాలని ఆయన సూచించారు. అనంతరం ఫర్టిలైజర్స్ కమిటీ ప్రభుత్వ సూచనలను తూచా తప్పకుండా పాటిస్తామని పేర్కొనడంతో పాటు సూచనలు చేసిన వ్యవసాయ అధికారిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గోనె వీరస్వామి, కర్ర కృష్ణారెడ్డి, తిప్పని శ్రీనివాస్, గంప కేదారి, బత్తిని మహేష్, దేగల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మత్తు పనులు చేపట్టాలి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్డుకు తక్షణమే మరమ్మత్తు పనులు చేపట్టాలని మండలంలోని చెరువుకొమ్ముతండా గ్రామ శివారు వాల్యాతండా వాసులు అన్నారు. గత నెల మొదటి వారంలో కురిసిన భారీ వర్షానికి చెరువుకొమ్ముతండ గ్రామంలోని వాల్యతండకు ఆనుకొని ఉన్న బీటీ రోడ్డు మట్టి వరద తాకిడి కి కొట్టుకుపోయి ప్రమాదకరమైన గుంతగా ఏర్పడిందన్నారు. ఈ మేరకు తండావాసులు బుధవారం దెబ్బతిన్న రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొట్టుకుపోయిన మట్టి రైతు పొలంలో పేరుకుపోయి మట్టిదిబ్బగా మారిందన్నారు. దీంతో రాకపోకలకు ప్రయాణించే వారికి ఇబ్బందికరంగా స్థానికంగా నివసించే వారికి ప్రమాదకరంగా ఉన్నది కావున సంబంధిత అధికారులు త్వరగా చొరవ తీసుకొని గుంతలను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.



## మహ్మదాపురం హైస్కూల్‌లో స్వచ్ఛత హిసేవ కార్యక్రమం

దుగ్గొండి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

మండలంలోని మహ్మదాపురం హైస్కూల్‌లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం చేశారు. ముందుగా పాఠశాల ఆవరణంలో పిచ్చిమొక్కలను తొలగించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాళిదాస్ మాట్లాడుతూ మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాదులు రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్, ఊర్మిళ, రమేష్, ఇంద్రసేనారెడ్డి, మన్నెం బాబు, సీహెచ్ రామదాస్, పంచాయతీ కార్యదర్శి సతీష్ తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో స్వచ్ఛత హిసేవ కార్యక్రమాన్ని చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ శ్రీదేవి మాట్లాడుతూ మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం పాఠశాల ఆవరణంలో చెత్తను తొలగించారు. ఈ వర్షాకాలంలో కుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సుజాత, వీవోఏలు పోలోజు శోభారాణి, నల్లబెల్లి సువర్ణ, కారోబార్ పోలోజు రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులపై టిఎంసి దాడులు సరికాదు

నల్లబెల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాలలో అనాధిగా అనునిత్యం ప్రజాసేవలో భాగమైన పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపి పిఎంపి వైద్యులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌తో పాటు నేషనల్ మెడికల్ కౌన్సిల్ అధికారులు దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయడం సరికాదని ఎంసిపిఐయు మండల కార్యదర్శి దామ సాంబయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా జిల్లా వైద్యాధికారి ఆధ్వర్యంలో ఎన్ఎంసి టిఎంసి టాస్క్ ఫోర్సు అధికారులు గ్రామీణ ప్రాంతాలలో అనునిత్యం వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులపై కావాలనే భయబ్రాంతులకు గురి చేయడమే కాక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో చిన్నపాటి అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పేద ప్రజలు ఆర్ఎంపి పీఎంపీ వైద్యులతో ప్రథమ చికిత్స చేయించుకొని ఉపశమనం పొందుతున్నారని ఆయన తెలియజేశారు. ప్రతి చిన్న పాటి అనారోగ్య సమస్య వచ్చిన కార్పొరేట్ వైద్యశాలకు వెళ్లాంటే ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితుల్లో అలాంటి పేద ప్రజలకు ఆర్ఎంపి వైద్యులు వైద్యులు అందుబాటులో ఉంటున్నాడని ఇలా అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రథమ చికిత్సలో భాగంగా వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపి, పీఎంపి వైద్యులపై రాష్ట్ర ప్రభుత్వం టీఎంసి, ఎన్ఎంసి, జిల్లా వైద్యధికారులచే దాడులు చేయించడం బాధాకరమన్నారు. ఈ దాడులను నిలిపివేసి వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపి, పీఎంపి వైద్యులకు సమకరించడంతో పాటు వారికి మరింత శిక్షణను అందించి ప్రోత్సహించాలని ఆయన కోరారు. లేని పక్షంలో ఎన్సిపిఐయు ఆధ్వర్యంలో ప్రజల సహకారంతో ఉద్యమాలు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రజ్ఞులు

నర్సంపేట, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

వ్యవసాయ క్షేత్రీయ ప్రదర్శనలో భాగంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు బుధవారం డివిజన్‌లోని దుగ్గొండి, నర్సంపేట, చెన్నారావుపేట, నెక్కొండ పరిధిలోని పలు గ్రామాల్లో పలు రకాల పంటలను పరిశీలించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ నాగభూషణం, డాక్టర్ రాములు, డాక్టర్ ఓంప్రకాష్‌లు పత్తి, మిర్చి, వరి పంటలను పరిశీలించి తెగుళ్లను గుర్తించి నివారణ చర్యలుగా చేపట్టేందుకు సూచనలు ఇచ్చారు. వీరితో పాటు స్థానిక ఏడిఏ దామోదర్, దుగ్గొండి మండల వ్యవసాయాధికారి మాధవి, చెన్నారావుపేట వ్యవసాయ అధికారి గోపాల్‌రెడ్డి, నెక్కొండ వ్యవసాయ అధికారి నాగరాజు, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

## యూడైస్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలి

-జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్

-టి.విజయ్‌కుమార్

చెన్నారావుపేట, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

యూడైస్ ప్రక్రియను ఉపాధ్యాయులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా ఫ్లానింగ్ కోఆర్డినేటర్ టి.విజయ్‌కుమార్ అన్నారు. చెన్నారావుపేట హైస్కూల్ యందు బుధవారం యూడైస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధాఒపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ విజయ్‌కుమార్ పాల్గొని పాఠశాలల యొక్క పక్కా సమాచారంను యూడైస్ ఫార్మాట్ జాగ్రత్తగా నింపాలి. పాఠశాల యొక్క మౌళిక సదుపాయాల వివరాలు, విద్యార్థుల సంఖ్య తరగతి గదులు, ఉపాధ్యాయుల సంఖ్య టాయిలెట్స్, వంట గది స్టూడెంట్ ప్రొఫైల్, టీచర్స్ ప్రొఫైల్ తదితర వివరాలను నింపాలన్నారు. యూడైస్ ఫార్మెట్‌ను జాగ్రత్తగా నింపి త్వరగా కౌంటర్ సంతకంతో ఎంఆర్‌సి కార్యాలయంలో అందించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ ప్లానింగ్ కోఆర్డినేటర్ వేణుగోపాలరావు, ఎంఈవో రత్నమాల, మండల నోడల్ ఆఫీసర్ సరళ, చెన్నారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పాపమ్మ, ప్రధానోపాధ్యాయులు జయ, సలీమ్, జ్యోతి, భద్రయ్య, రవీందర్‌రెడ్డి, కట్టస్వామి, అజాం, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్, హామీదాబాను, ఉమాదేవి, విజేందర్, ఎంఆర్‌సి సిబ్బంది అశోక్, స్వప్న, సీఆర్పీలు సంపత్, స్వామి, బాలు, శిల్ప తదితరులు పాల్గొన్నారు.



# కాలినడకన కారడవిలో పొదెం పర్యటన

**మేడారం అటవీ ప్రాంతంలో ధ్వసంమైన వృక్ష సంపదను పరిశీలించిన రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ ఛైర్మన్ పొదెం వీరయ్య**

**నష్టంపై అంచనా వేసి నివేదికలు పంపిచాలని అధికారులకు ఆదేశాలు**

**అటవీ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచనలు**

*ములుగు జిల్లా, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం అడువుల్లో 200 హెక్టార్లలో విస్తరించి ఉన్న ఈ అడవుల్లో ఆగస్టు 31న పెద్దఎత్తున సుడిగాలి భీభత్సానికి సుమారు 70 వేల చెట్లు నేలమట్టమైన సంగతి రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమవుతుంది. కాకులు దూరని కారడివిలో వేల వృక్షాలు నేలకొరిగిన భీభత్స దృశ్యాలు పర్యావరణ పరిరక్షణకై పట్టు తప్పుతున్న ప్రజలకు ప్రమాద సంకేతాలకు హెచ్చరికలుగా నిలుస్తున్నాయని పర్యావరణ ప్రేమికులు అంటున్నారు. మహా వృక్షాలు సైతం చిగురుటాకుల్లా రాలిపోయిన ఈ ఘటనపై



ఇప్పటి వరకు అక్కడ ఏం జరిగి ఉంటుందో అధికారులు నిగ్గు తేల్చలేకపోయారు. ఈ సంఘటన వెలుగులోకి వచ్చిన తర్వాత మంత్రి సీతక్క, బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్, అటవీ శాఖ ఉన్నతాధికారులు అటవీకి జరిగిన నష్టంపై పలు విధానాలుగా స్పందించారు. ఈ క్రమంలో రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ ఛైర్మన్ పొదెం వీరయ్య కాలినడకన మేడారం కారడవిలో పర్యటించారు. అనుకున్నదే తడవుగా అరణ్యంలో అడుగు పెట్టారు. అది కాకులు దూరని కీకరారణ్యం అయితేనేం దట్టమైన దండకారణ్యంలో కలినడకన వెళ్లాలనుకున్నారు. ఇటీవల ప్రకృతి వ్యాపారరీత్యాలకు ధ్వంసమైన అటవీ వృక్షాలు పరిశీలనకు పూనుకున్నారు. కాకులు దూరని కారడవిలో కిలోమీటర్ల కొద్ది కాలినడకన పయనించారు. ఈఘటన బుధవారం ఉదయం ములుగు జిల్లాలో చోటు చేసుకుంది. ఆగస్టు నెల చివరిలో కురిసిన భారీ వర్షాలకు ప్రకృతి వైపరీత్యంతో వెలకట్టలేని ప్రకృతి అటవీ సంపద ద్వంసం అయిందది. దాదాపు 200 హెక్టార్లలో అటవి నెలకొరిగిన విషం తన దృష్టికి రావడంతో అటవీ ప్రాంత పరిశీలన పర్యటన చేశారు. ఇందులో భాగంగా బుధవారం ఉదయమే ములుగు జిల్లా కేంద్రానికి ఆయన చేరుకున్నారు. అటవీ అభివృద్ధి కార్పొరేషన్ శాఖ అధికారులు ములుగు వద్ద పొదెం వీరయ్యకు ఘనస్వాగతం పలికారు. తరువాత తాడువాయి చేరుకున్న వారికి జిల్లా అదనపు కలెక్టర్, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ జిల్లా అటవీ అధికారి, డివిజనల్ ఫారెస్ట్ అధికారులు, స్థానిక కాంగ్రెస్ శ్రేణులు, పొదెం అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆహ్వానించారు. అనంతరం పొదెం కాలి బాటన అటవీ మార్గన వెళ్లారు. ముందుగా వారికి అటవీ అధికారులు ఏర్పాటు చేసిన ఈ ప్రకృతి ప్రకోపానికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ డిఎఫ్ఓ వివరించారు. కిలోమీటర్ల కొద్ది నడిచి ప్రకృతి వైపరీత్యంతో ధ్వంసమైన వృక్ష సముదాయాన్ని పరిశిలించారు. దట్టమైన అరణ్యమైనప్పటికీ పొదెం వీరయ్య ఉత్సాహంగా నడుచుకుంటూ, అధికారులను కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ అధికారులతో, స్థానిక ఫారెస్ట్ శాఖ అధికారులతో తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పొదెం వీరయ్య సమావేశం అయ్యారు. ధ్వంసమైన అటవీ అభివృద్ధికి కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. నష్టం పై అంచనా వేసి నివేదికలు పంపిచాలని తెలిపారు. అటవీ సంరక్షణ ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, వృక్షాలను మనం కాపాడితే అవి మనల్ని కాపాడతాయని హితవు పలికారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ ఛైర్మన్ పొదెం వీరయ్యతోపాటు చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డా॥ ప్రభాకర్, డిఎఫ్ఓ రాహుల్ జాదవ్, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ ములుగు ఎఫ్డీసి డిఎం మాధవి, ఎఫ్డీఓ ఏటూరునాగారం, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## కంపనీ స్థాయి పోటీలలో పతకాల పంట

*భూపాలపల్లి, సెప్టెంబర్18, ప్రభాతవార్త*

సింగరేణి కంపనీ స్థాయి బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలలో పతకాలను స్వాధీనం చేసుకున్నట్లు భూపాలపల్లి ఏరియా అధికార ప్రతినిధి ఎం మారుతి తెలిపారు. వెయిట్ లిఫ్టింగ్ పురుషుల విభాగంలో పుట్ట ప్రకాష్ 81 కేజీల విభాగంలో స్వర్ణం, కే విజయ్ 93 కిలోల విభాగంలో స్వర్ణం, ఎస్ రాంకిషోర్ 105 కిలోల విభాగంలో రజతం, బి తిరుపతి 109 కేజీల విభాగంలో రజితం, యాసీన్ మిర్జా 120 కేజీల విభాగంలో స్వర్ణం సాధించారు. పవర్ లిఫ్టింగ్ పోటీలలో బి శ్రీలేఖ్య 52 కేజీల విభాగంలో స్వర్ణం, కే రేణుక 63 కేజీల విభాగంలో స్వర్ణం, పి శ్వేత 72 కేజీల విభాగంలో రజతం, బాడీ బిల్డింగ్‌లో ఎస్ శ్రీనివాసరెడ్డి స్వర్ణం సాధించారు. మంచి ఆటను ప్రదర్శించిన క్రీడాకారులందరిని ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీభ్‌హుస్సేన్ అధినందించినట్లు అధికార ప్రతినిధి మారుతి తెలిపారు.

## డిస్మిస్ కార్మికులందరికి అవకాశం కల్పించాలి

*భూపాలపల్లి, సెప్టెంబర్18, ప్రభాతవార్త*




సింగరేణిలో డిస్మిస్ అయిన కార్మికులందరికి మరో మారు అవకాశం కల్పించాలని తెలంగాణ గోదావరిలోయ కార్మిక సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి చంద్రగిరి శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూపాలపల్లి ఏరియాలో పలు కారణాలతో 44 మంది సింగరేణి కార్మికులు డిస్మిస్ కాగా అప్పటి ఎంఎల్ఎ వన్‌టైం సెటిల్‌మెంట్ కింద వారందరికి తిరిగి ఉద్యోగ అవకాశం కల్పిస్తామని హామీ ఇవ్వటం జరిగిందన్నారు. అందులో పలు కండిషన్‌లతో 14 మందికి మాత్రమే అవకాశం కల్పించగా మిగిలిన 33 మందికి ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. వారి విషయంలో ప్రస్తుత ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు చొరవ తీసుకొని వారికి కూడా ఉద్యోగాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేదర శ్రీనివాస్, జమ్మికుంట రమేష్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా భగవాన్ వీరబ్రహ్మంగారి జయంతి

*సంగెం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*



సృష్టి మూర్తుల్లో రెండవ భగవాణుడు అవతార పురుషుడైన విష్ణుమూర్తి ద్వాపర యుగంలో క్రిష్ణుడిగా అవతరించి ద్వాపర యుగం పరిసమాప్తి అవుతున్న క్రమంలో కృష్ణుడి అవతారం చాలించి కలియుగం ప్రారంభం దశలో కృష్ణావతారం చాలించి కలియుగంలో లోకకళ్యాణం కోసం క్రీస్తు పూర్వం 16వ శాతాబ్ధంలో వీరబ్రహ్మం అవతార పురుషుడిగా సెప్టెంబర్ 17న పోతులూరి విశ్వబ్రహ్మణ కుటుంబంలో జననం పొందాడని తాళపత్ర గ్రంధాలలో తెలుస్తోంది నాటి నుండి భగవాన్ పోతులూరి వీరబ్రహ్మం జయంతి ఉత్సవాలను ఆంధ్రప్రదేష్ తెలంగాణ ప్రజలు జరుపుతూ వస్తున్నారు. ఇందులో భాగంగానే సంగెం మండల కేంద్రంలో మంగళవారం రోజున తీగరాజుపల్లి గ్రామంలో విశ్వకరమ్మలే కాకుండా ఇతర కులాల వారు కూడా ఆయొక్క విష్ణుభగవాణుడి రూపంలో ఉన్న బ్రహ్మంగారి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తీగరాజుపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో స్థానిక మాజీ సర్పంచ్ కరుజుగుత్త రమా గోపాల్ వారి కుటుంబ సమేతంగా గ్రామంలో ఇతర కుటుంబాలు కూడా విశ్వకర్మ కుటంబాలతో కలిసి మహాయజ్ఞంలో పాల్గొని హోమాలు చేశారు. అనప్రసదాల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడంతో పాటు గురువారం ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు బ్రహ్మం గారికి బ్రహ్మరథం పట్టారు.

## దామెరలో గణపతి నిమజ్జనం చేస్తున్న విఘ్నేశ్వర యూత్

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*

మండలంంలోని దామెర గ్రామంలో బుధవారం యూత్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిమజ్జనం చేశారు. వారిలో మంద్ద రాములు ప్రవిణ్ మంద సాయి మంద చెందు పాటి రాజేష్ గంగోలి సిహాద్రి తదితరులు డిజే సప్పుళ్ళతో ఘనంగా నిమాజ్జనం చేశారు.

## చట్టం అధికార పార్టీకి చుట్టమా..?

**-మాజీ ఎమ్మెల్యే గండ్ర**

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

ఘర్షణలో గాయపడిన వారిపై కేసులు నమోదు చేయడం సబబు కాదని చట్టం అధికార పార్టీకి చుట్టమా అని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంటరమణారెడ్డి అన్నారు. బుదవారం హనుమకొండ బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామంలో పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలందరు కలిసి ఊరంతా ఏకం అయ్యి ఎంతో సంతోషంగా సోమవారం రాత్రి గణేష్ శోభయాత్ర నిర్వహిస్తున్న తరుణంలో చోటుచేసుకున్న ఘర్షణలో గాయపడిన వారిపై, కొట్టిన వారిపై కేసులు నమోదు చేసి వారిని మీ ఇద్దరిపై కేసు అయింది. కాబట్టి కాంప్రమైజ్ అవ్వండి అంటూ పోలీస్ అధికారులు చేసిన ఉచిత సలహాలు చట్టం, పోలీసు అధికారులపై ప్రజలకు నమ్మకం లేకుండా చేస్తున్నాయి న్యాయం చేయాల్సిన పోలీసులు అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో పనిచేయడం చలా దౌర్భగ్యమన్నారు. మొన్నటికి మొన్న మా ఎంపిపి అధ్యక్షుడిపై తప్పుడు కేసులు పెట్టి జైలు పంపించారు. దీనిపై హైకోర్టు ఆశ్రయించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి మెతుకు తిరుపతిరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి లక్ష్మారెడ్డి, పోతు రమణారెడ్డి, కర్ర ఆదిల్‌రెడ్డి, అరికెల ప్రసాద్, మాదారం మల్లయ్య, దూలం నాగరాజు, మాదాసి సతీష్, మునుకుంట్ల రవి, కొసరి రాజు తదితరులు పాల్గొన్నారు



## కార్మికులకు లాభాల వాటా 40 శాతం చెల్లించాలి

*భూపాలపల్లి, సెప్టెంబర్18, ప్రభాతవార్త*



సింగరేణి యాజమాన్యం గత సంవత్సరం ఆర్జించిన లాభాల నుండి 40శాతం కార్మికులకు వాటాను అందజేయాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అద్యక్షులు కామెర గట్టయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని బాతాల రాజు భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థలో లాభాల నుండి వాటాను అందజేయటం ఆనవాయితిగా జరుగుతుందని, గత ఆర్ధిక సంవత్సరంలో వచ్చిన నిఖర లాభాలను ప్రకటించటంలో యాజమాన్యం జాప్యం చేస్తుందని అన్నారు. ఎటువంటి జాప్యం లేకుండా నిఖర లాభాలను ప్రకటించి అందులో 40శాతం కార్మికులకు వాటాను అందజేయాలని కోరారు. అంతే కాకుండా బొగ్గు ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సైతం లాభాల్లో వాటాను అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు నీరటి రాజన్న, జైపాల్‌సింగ్, కాసర్ల ప్రసాద్‌రెడ్డి, దాసరి జనార్ధన్, శ్రీధర్, రాళ్లబండి బాబు, చారువాక, సాజిద్, జయశంకర్, మదుకర్, కలకోటి లింగయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం పరిశుభత్రపై ప్రతిజ్ఞ

మహబూబాబాద్,సెప్టెంబర్18,ప్రభాతవార్త: పచ్చదనం పరిశుభ్రతపై బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రవీందర్ మున్సిపల్ అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మగాంధీ దేశం గురించి కలలు కన్నారని ఇది స్వేచ్ఛగా మాత్రమే కాకుండా స్వచ్ఛమైన అభివృద్ధి చెందిందన్నారు. దేశాన్ని పరిశుభ్రంగా ఉంచడం ద్వారా భారతమాతకు సేవ చేయడం మన కర్తవ్యం అన్నారు. మున్సిపల్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తూ నేను పరిశుభ్రతకు కట్టుబడి ఉంటానని, వారానికి రెండు గంటలు స్వచ్ఛందంగా పరిశుభ్రత కోసం పనిచేస్తానని, నేను చెత్త బయట వేయను, నేను,



నా కుటుంబం పరిశుభ్రత కోసం కట్టుబడి ఉంటామని, ఈ ధృడ విశ్వాసంతో గ్రామాలు, పట్టణాల్లో స్వచ్ఛ భారత్ మిషన్ సందేశాన్ని ప్రచారం చేస్తానని నేను ఈ రోజు తీసుకుంటున్న ఈ ప్రతిజ్ఞ స్వచ్ఛభారత్ మిషన్ సందేశాన్ని ప్రచారం చేస్తానని 100మందిని ప్రోత్సహిస్తానని వారు 100గంటలు పరిశుభ్రత కోసం కేటాయించేలా కృషిచేస్తానని, పరిశుభ్రత వైపు నేను వేసే ప్రతి అడుగు నా దేశాన్ని పరిశుభ్రంగా మార్చడంలో సహాయపడుతుందని నాకు నమ్మకం ఉందని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మున్సిపాలిటి ఆధ్వర్యంలో స్థానిక హనుమాన్ బజార్ వద్ద చెత్త ఉండే ప్రాంతాన్ని క్లీన్ చేసి బ్లీచింగ్ వేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్, ఏఈ కుమార్, శానిటరి ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ క్రాంతి, బిల్ కలెక్టర్ సింగు రమేష్, సుధాకర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## ప్రజలకు నమ్మకం కలిగేలా వైద్య సేవలందించాలి

-ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలి

బయ్యారం,సెప్టెంబర్18,ప్రభాతవార్త:



సీజనల్ వ్యాదులు వ్యాపిస్తున్న వేళ వైద్యులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని డాక్టర్ సారంగం, డిపిహెచ్ఎన్వో మంగమ్మలు అన్నారు. బుధవారం జిల్లాలోని బయ్యారం పిహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానపై ప్రజలకు నమ్మకం కలిగేలా వైద్యసేవలు అందించాలన్నారు. గర్భిణి స్త్రీల పట్ల ప్రత్యేక చోరవ చూపి వారు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు చేయించుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. అంతేగాకుండా ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరిని చిరునవ్వుతో పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకొని తగిన వైద్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాగర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బొజ్జ గణపయ్య శోభాయాత్ర

మరిపెడ,సెప్టెంబర్18,ప్రభాతవార్త:



మున్సిపాలిటికేంద్రంలో ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం బొజ్జగణపయ్య శోభాయాత్రను అంగరంగ వైభంగా నిర్వహించారు. కర్ణాటక మహిళా, పురుషుల తీన్మార్‌బాండ్, కేరళ తబలా వాయిద్య కళాబృందం, హైద్రాబాద్ అమ్మవారి కళాబృందం, వేములవాడ రాజన్న డప్పు వాయిద్యాల కళాబృందం, మహిళ కోలాటాల బృందాలతో బాణాసంచా పేలుస్తూ యువకులు కేరింతలు కొడుతూ శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ సమీపంలోని మాకుల పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. విఘ్నములు తొలగించి పిల్లాపాపలతో, అష్టఐశ్వార్యాలతో అయురారోగ్యాలతో తులతూగుతూ ఉండాలని ఆ భగవంతున్ని భక్తులు వేడుకున్నారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య నిత్య పూజలతో పాటు హోమాలు, అన్నదానాలు నిర్వహించారు. గణపతి బొప్పా మోరియా.. జై బోలో గణేష్ మహరాజ్‌కి జై అంటూ నామస్మరణలతో గంగమ్మ ఒడిలోకి సాగనంపి పోయి రావయ్య గణపయ్య అంటూ ఘనంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక వాహనంలో రంగురంగుల పూలతో అలంకరించి ప్రధాన వీదుల గుండా డప్పుచప్పుళ్ల మధ్య శోభాయాత్ర వైభవంగా నిర్వహించగా మహిళలు మంగళహారతులు పట్టారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. విఘ్నేశ్వరుని పురాణంపై మున్సిపాలిటి పరిధిలోని విద్యార్థులకు ఉపన్యాస పోటీలు, సంస్కృతి సాంప్రదాయాలు, రామాయణం, భగవద్గీతలపై పట్టు కోసం మహాభారత గాధ నుండి విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేసి బహుమతులు ప్రధానం చేశారు. దీంతో మున్సిపాలిటి కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది.

## రైల్వే ఫ్లై ఓవర్ నిర్మాణంకై చర్యలు చేపట్టాలి

-ప్రభుత్వ విప్‌ను కోరిన ప్రజలు

కురవి,సెప్టెంబర్18,ప్రభాతవార్త:



మహబూ బాబాద్ డివిజన్ పరిధిలోని తాట్యతండా- అనంతారం గ్రామాల మధ్య ఉన్న రైల్వే గేట్ 84 వద్ద రైల్వే అండర్‌బ్రిడ్జిస్థానంలో ఫ్లై ఓవర్ నిర్మించుటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి సమ స్యను పరిష్కరించాలని స్థానిక వ్యక్తి జాటోతు చక్రవర్తి కోరారు. బుధవారం ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న అండర్‌బ్రిడ్జి వల్ల ఎటువంటి ఉపయోగం లేదని ట్రాన్స్ పోర్ట్‌కు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న రోడ్డుమీదనే 84వ రైల్వే గేటు మీదుగా ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని ఆయన కోరారు.

## జాగ్రత్తలతోనే మహిళలకు భద్రత

-బేటి బచావో.. బేటి పడావోపై అవగాహన కార్యక్రమం

మరిపెడ,సెప్టెంబర్18,ప్రభాతవార్త:




మున్సిపాలిటి కేంద్రంలో బుధవారం మహాత్మ జ్యోతిబాపులే గురుకుల పాఠశాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపల్ అనిత అధ్యక్షతన బేటి బచావో బేటి పడావో పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా సాధికారత కేంద్రం జనరల్ స్పెషలిస్ట్ నలమాస అరుణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బాలల హక్కుల గురించి తెలుసుకోవాలన్నారు. నేటి సమాజంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. లింగవివక్షత చూపకుండా పురుషులతో సమానంగా స్త్రీలను సమానంగా చూడాలన్నారు. పిల్లలు మంచి పోషకాహారం తీసుకొని భవిష్యత్తులో గొప్పగా ఎదగాలని తెలిపారు. బాల్య వివాహాలు, పిల్లల అక్రమ రవాణా, పోక్సో చట్టాలు, వ్యక్తిగత పరిశుభ్రత, హెల్ప్‌లైన్ నెంబర్లు 1098,181,100,1930 నెంబర్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్ సౌజన్య, సంధ్యారాణి విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజేందర్‌ను పరామర్శించిన సుధాకర్‌రెడ్డి

కురవి,సెప్టెంబర్18,ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నారాయణ రాజేందర్‌కుమార్ మాతృమూర్తి భాగ్యమ్మ ఇటీవల మరణించగా బుధవారం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజేందర్‌కుమార్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు బాలగాని శ్రీనివాస్‌గౌడ్, మోహన్‌రావు, దైద వీరన్న, కామెండ్ల ఆనందం, వీరభద్రం తదితరులు ఉన్నారు.

## నేడు మండల సమావేశం

కురవి,సెప్టెంబర్18,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నేడు మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఉదయం 11.30గంటలకు మండలస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడివో వీరబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశంలో మండలస్థాయి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితాపై చర్చించి సలహాలు, సూచనలు, సవరణలపై సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశానికి అన్నిరాజకీయ పార్టీల ప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## పిఆర్‌టియు నూతన కమిటీ ఎన్నిక

చిన్నగూడూరు,సెప్టెంబర్18,ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం 2024-2026కు గాను పిఆర్‌టియు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సతీష్‌రెడ్డిలు తెలిపారు. సంఘం మండల అధ్యక్షునిగా జి.సతీష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రాచకొండ ఉపేందర్, అసోసియేట్ అధ్యక్షులుగా ఎస్. అంజయ్య, మహిళా ఉపాధ్యక్షురాలిగా ఎం.శ్రావణి, కార్యదర్శిగా వీరస్వామిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ ఎన్నికల అధికారులుగా లింగాల మహేష్‌గౌడ్, జి.కరుణాకర్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

గార్ల, సెప్టెంబర్18 ప్రభాతవార్త:




ఇంటి పరిసరాలతో పాటు బయటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా జాగ్రత్తలు వహించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఐ.వి రాజకుమారి సూచించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆద్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా ఆమే మాట్లాడుతు స్వచ్ఛభారత్ కార్యక్రమతో పాటు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఎస్సే రైటింగ్, క్విజ్, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల వివరాలను ఉన్నతాధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు అధికారి అడపాల ప్రసాదరావు, అద్యాపకులుచాంప్ల, సిహెచ్ సత్యనారాయణ, జోగ్యా, వేముల రవీందర్, గొడుగుసోమన్న, టి. నాగేశ్వరావు, రాంబాబు, యు.శ్రీనివాస్, సుజాత, స్రవంతి, సంధ్య, విద్యార్థులు, తదితరులున్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛభారత్

నెల్లికుదురు, సెప్టెంబర్ 18, (ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమ నిర్వహణ అధికారి మర్సకట్ల అనీల్‌కుమార్ నేతృత్వంలో కళాశాల ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమంను నిర్వహించినట్లు కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సదర్భంగా మాట్లాడుతూ...వ్యక్తి గత పరిశుభ్రతతో పాటు తాము తమ చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందని, పరిసరాల పరిశుభ్రతను విధిగా ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవితంలో అలవాటుగా బావించి నిరంతరం చేపట్టాలని, ఈ విషయంలో యువత ముందుండాలని సూచిస్తూ, కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను, నిర్వాకున్ని అబినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కవిరాజు, రఘురాం, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్, సుధాకర్, బాబు, సతీష్, యాకన్న, సుభాష్ అధ్యాపకేతర బృందం ప్రదీప్, లక్ష్మన్, గౌరీ శంకర్, వాలంటీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## మండల కేంద్రంలో ఈద్ మిలాద్ ఉత్సవాలు

ఇనుగుర్తి, సెప్టెంబర్ 18, (ప్రభాతవార్త)



ఇస్లాం మతంలో ఈద్ మిలాద్ ఉన్ నబి పండుగకు ఎంతో ప్రాముఖ్యం ఉందని ఇస్లాం మతం స్థాపించిన చివరిప్రవక్త మహ్మద్ పుట్టిన రోజునే జరుపుకుంటారని ముస్లీం నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త హుస్సెన్ అన్నారు. బుధవారం ముస్లీం సహోదరులతో కలిసి ఆయన ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ముస్లీం సహోదరులు మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని దైవఘట్టంగా జరుపుకుని భక్తిభావాన్ని చాటుకుంటారన్నారు. అల్లాహూ తరువాత అత్యదింగా గౌరవించేది ప్రవక్తనే అని, ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్‌సాబ్, ఎండి రహీమ్, కార్యదర్శి జలీల్, ఎండి యాకుబ్ పాష, ఇమామ్, మహబూబ్‌పాష, ఖాజాపాష, రసూల్, కరిముల్లా, ఆటో సలీం, జల్సకర్, తాజుద్దీన్, సలీం, పరుపాటి రాజేందర్, గద్దం శ్రీకాంత్, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాన్ని వక్రీకరించి కుట్రలు చేస్తున్నాయి : సిపిఐ

నెల్లికుదురు, సెప్టెంబర్ 18, (ప్రభాతవార్త)



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలకు సంబంధం లేని పార్టీలు నేడు సాయుధ పోరాటాన్ని వక్రీకరించి కుట్రలు చేస్తున్నాయని మండల సిపిఐ పార్టీ కార్యదర్శి బైన స్వామి అన్నారు. మండలంలో ఈ నెల 17నుండి నిర్వహిస్తున్న సాయుధ పోరాట వారోత్సవాల్లో బాగంగా బుధవారం రాత్రి వరకు వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని మండలంలోని మునిగలవీడు, బ్రాహ్మణకొత్తపల్లి, నైనాల గ్రామల్లో అమరులను సృతిస్తూ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాడు సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన నేపద్యంలో కామ్రేడ్లు ప్రజలను చైతన్య పర్చడంతో 4వేల5వందల మంది వీరోచిత పోరాటం చేసి ప్రాణ త్యాగం చేసి నాటి నిజాంను తరలిమికొట్టిన చరిత్ర సిపిఐ పార్టీదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చిర్ర వెంకన్న, మండల సహాయ కార్యదర్శులు తూటి వెంకట్‌రెడ్డి, చిర్ర సత్యనారాయణ, నీలం శ్యామల్, నలమాస మహేష్, వర్రె వెంకన్న, శ్రీరాం వెంకటేశ్వర్లు, వెంకటయ్య, చిర్ర ఈశ్వరమ్మ, చి॥ లక్ష్మమ్మ, గాదరబోయిన పద్మ, గువ్వ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## అహంకారపూరిత మాటలను మానుకోవాలి

తొర్రూరు, సెప్టెంబర్ 18, (ప్రభాతవార్త)



జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పై బిజెపి నేతల అహంకార పూరిత మాటలను మాను కోవాలని తొర్రూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోమరాజశేఖర్ అన్నారు. బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీరెడ్డిల ఆదేశాల మేరకు బిజెపి మాజీ ఎమ్మెల్యే తన్వీందర్ సింగ్ చేసిన వివాదస్పద వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ సెంటర్‌లో ధర్నా నిర్వహించి అనంతరం నరేంద్రమోడి తన్వీందర్ సింగ్‌ల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన గాంధీ కుటుంబ వారసుడు రాహుల్ గాంధీపై అనిచిత వ్యాఖ్యలు చేస్తూ బెదిరించిన నాయకుడిపై ప్రధాని మోడీ హోంశాఖ మంత్రి అమిత్‌షా ఏ మాత్రం స్పందించకపోవడం సిగ్గు చేటు అన్నారు. తక్షణమే నరేంద్ర మోడీ భాధ్యత వహించి క్షమాపణ చేప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, కందాడి అచ్చిరెడ్డి, మేరుగు మల్లేశం గౌడ్, వెంకటాచారి, దొంగరి శంకర్, వెన్నం సోమిరెడ్డి, రమేష్ నాయక్, అరవింద్, పాడ్యా, ప్రవిణ్ యాదవ్, మహేష్ యాదవ్, వెంకన్న, శ్రీనివాస్, అభిరాం, బొలగాని శ్రీనివాస్, మేఘ్యనాయక్, రంగయ్య, మధు, దేవుడు, చంటి పాల్గొన్నారు.

## సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

తొర్రూరు, సెప్టెంబర్ 18, (ప్రభాతవార్త)



సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని లయన్ పిడిజి డిస్ట్రిక్ట్ క్యాబినెట్ అడ్వైజర్ డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి అన్నారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినంను పురస్కరించుకొని గురువుపూజోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ సేవాతరుణి అధ్యక్షురాలు లయన్ మాధవ పెద్ది వాణి అధ్యక్షతన మంగళవారం రాత్రి ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు, పెద్ద వంగర, దంతాలపల్లి, నెల్లికుదురు, నరి సహలపేట మడలాలలో పని చేస్తున్న విద్యా బోధనతో పాటు విద్యార్థుల కోసం వివిధ రకాలుగా కృషి చేస్తున్న ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయులను మండల ఆఫీసర్ల సలహాల మేరకు ఎంపిక చేసి 12 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని అన్నారు. లయన్ లక్ష్మి నరసింహారావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అని తెలిపాడు. ఈ కార్యక్రమంలో తొర్రూరు, పెద్దవంగర మండల ఎంఎస్ఓలు ఎం. బుచ్చయ్య, బుదారపు శ్రీనివాస్, చిట్యాల స్కూల్ కాంప్లెక్స్ హెచ్.ఎంప విజయ్ కుమార్, క్లబ్ జోన్ చైర్మన్ ఆర్ శ్రీదేవి, ఎస్ డబ్ల్యు సి కోఆర్డినేటర్ టి. శారదా డిస్ట్రిక్ట్ కాబినెట్ చైర్మన్, డా. ఎస్ నాగవాణి ఎంజేఎఫ్, డిస్ట్రిక్ట్ కాబినెట్ మెంబర్ వి. శైలజ ఎంజేఎఫ్, క్లబ్ అడ్మిని స్టేటర్ పి. రజిత, సెక్రెటరి ఏ. రాధిక, ట్రెజరర్మణి ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ టి. శ్రీదేవి రెడ్డి, ఎంజేఎఫ్, సబిత సేవా తరుణి సభ్యులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## వెలుతురు కోసం నిమజ్జనం ప్రదేశంలో

### ఏర్పాటుచేసిన లైట్లు, వైరు చోరీ, పిర్యాదు

నెల్లికుదురు, సెప్టెంబర్ 18, (ప్రభాతవార్త)



మండల కేంద్రం శివారు ఆకేరువాగులో గణేష్‌ను నిమజ్జనం చేయడానికి నెల్లికుదురు గ్రామపంచాయతీ నుండి వెలుతురు కోసం ఏర్పాటు చేసిన లైట్లు, వైరు చోరీకి గురి కావడంతో స్థానిక పోలీస్‌స్టేషన్లో పిర్యాదు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...ఆకేరువాగు వద్ద ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుకుండా ఉండెందుగాను వెలుతురుకోసం ఏర్పాటు చేసిన 36వాట్ల బుగ్గలు 08, 15వాట్ల బుగ్గలు 05, 2వందల మీటర్ల వైరు బల్బులు కట్టిన సర్వీ కర్రలు 10 ఇలా మొత్తం రూ. 60వేల విలువైన విద్యుత్ సామాగ్రిని గుర్తు తెలియని వ్యక్తులచే చోరీకి గురైనట్లు తెలిపారు. సిబ్బంది నల్లబెల్లి రవి, సూధగాని రమేష్, మయ్య రాము తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారంలో అంచెలంచెలుగా ఎదగాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 18, (ప్రభాతవార్త)

ప్రతి వ్యక్తి వ్యాపారంలో అంచెలంచెలుగా ఎదగాలని మోపా ఎంప్లాయిస్ అండ్ ప్రొఫేషనల్ అసోసియేషన్ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో బుధవారం అయ్యప్ప హోటల్ ముదిరాజ్ బుధవారం ప్రారంభించారు. అనంతరం ముత్యాల స్వామిని శాలువాతో సన్మానించారు. పెద్దమ్మతల్లి చిత్రపటానికి బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారంలో అంచెలంచెలుగా ఎదిగి జాతి అభివృద్ధి, ఐక్యత కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ రాష్ట్ర నాయకులు శనబోయిన రాజ్‌కుమార్ ముదిరాజ్, మోపా రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి ముదిరాజ్, రాష్ట్ర నాయకులు బూసాని రమేష్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, జిల్లా నాయకులు పొన్నం మొగిళి ముదిరాజ్, జెట్టబోయిన రాజు, జక్కుల రాజమౌళి, బండారి ప్రతాప్, సార రాములు, ఒరుగంటి తిరుపతి, ఒల్ల శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.




## బయో మైనింగ్ మిషన్ ద్వారా చెత్త శుద్ధి

తొర్రూరు, సెప్టెంబర్ 18, (ప్రభాతవార్త)



తొర్రూరు మున్సిపాలిటీలో త్వరలో బయో మైనింగ్ మిషన్ ద్వారా ప్రక్రియ ప్రారంభమవుతుందని మున్సిపల్ కమిషనర్ పి. శాంతి కుమార్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని హచ్చు తండా యందు మిషన్ ఏర్పాటు కోసం స్థలం పరిశీలించడం జరిగిందని తెలిపారు. చెత్త వ్యర్థాలు వివిధ దశల్లో శుద్ధి అయ్యాక చివరగా వచ్చే బయో ఎర్త్‌ను జీవ ఎరువుగా వినియోగించేందుకు 1.10 కోట్లతో ప్రణాళికలు సిద్ధ చేశామని తెలిపారు. ఈ మిషన్ రోజుకు 350 మెట్రిక్ టన్నుల చెత్తను శుద్ధి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ వెంకటరమేష్, డిప్యూటి ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరావు, కౌన్సిలర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ మొత్తంలో గణపతి లడ్డుకు వేలంపాట

ఖానాపురం, సెప్టెంబర్ 18, (ప్రభాతవార్త)

ఖానాపురం మండల కేంద్రంలోని బేకులతండాలో జరిగిన గణపతి లడ్డు వేలం పాటలో మండల కేంద్రానికి చెందిన వ్యక్తి బోడ కలమ్మ-రూప్సింగ్ నాయక్‌లు రూ. 1,01,016 రూపాయలకు గణపతి లడ్డును సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా లడ్డు వేళం పాట విజేతలు మాట్లాడుతూ బొజ్జ గణపయ్య కరుణ కటక్షంతోనే ఈ లడ్డును సొంతం చేసుకోవడం జరిగిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. గణపయ్యను ప్రతి సంవత్సరం ఇలానే భక్తి శ్రద్దలతో వేడుకలు నిర్వహించుకోవాలని తమ గ్రామంలో పాడిపంటలను, పిల్లాపాపలను చల్లంగా చూడాలని వారు కోరుకున్నారు.

## విగ్రహం చేయి విరగ్గొట్టారు

### దాతలు సహకరిస్తే కొత్త విగ్రహాలు

*గూడూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*



మరో నెలరోజుల్లో బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం కానున్న తరుణంలో గూడూరులోని బతుకమ్మఘాట్ వద్ద ఉన్న తల్లి కూతుళ్ల విగ్రహాల్లో ఒక విగ్రహం చేయి విరిగిపోయింది. మండలంలో అత్యంత వైభవోపేతంగా గూడూరు మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం బతుకమ్మ ఉత్సవాలు జరుగుతాయి. ఇందుకు అనుగుణంగా బతుకమ్మలను చేతబూనిన తల్లి కూతుళ్ల విగ్రహాలను పదేళ్ల క్రితం అప్పటి సర్పంచ్ మోతీలాల్ చొరవతో ప్రస్తుత జాతీయ ఎస్టీకమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్ సోదరుల సహకారంతో ఇక్కడ ఏర్పాటు చేసారు. కాగా మూడేళ్ల క్రితమే కూతురు విగ్రహానికి చెందిన చేయి ఒకటి విరిగిపోగా తాత్కాలికంగా సిమెంట్‌తో అతికించి కార్యక్రమాలు నెట్టుకొస్తున్నారు. అయితే ఈ సారి కూడా ఇటీవలే కూతురు విగ్రహం చేయి భుజం వరకు విరిగిపోయింది. ఇది ఆకతాయిల పనా లేక కోతుల వల్ల విరిగిపోయిందా తెలియని పరిస్థితి ఉంది. ఇలా ప్రతి సంవత్సరం చేతులు విరిగిపోతున్న విగ్రహానికే మర్మతులు చేయించి వేడుకలు నిర్వహించడం ఇబ్బందికరంగా మారింది. స్థానికంగా ఎవరైనా దాతలు ముందుకొచ్చి కొత్త విగ్రహాలు తెప్పిస్తే గ్రామపంచాయతి పరిధిలోని ఆడపడుచులు ఆనందం వ్యక్తం చేస్తారని పలువురు అభిప్రాయ పడుతున్నారు. విగ్రహాలు పెడితే వాటికి రక్షణగా రెయిలింగ్ కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందంటున్నారు. ఎవరి హృదయం స్పందిస్తుందో చూడాలి మరి.

## పరిపాలనా దక్షతతో దేశానికి ప్రపంచ ఖ్యాతి

*గూడూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

తన పరిపాలనా దక్షతతో ప్రధాని నరేంద్రమోడీ భారతదేశ ఖ్యాతిని



ప్రపంచ వ్యాప్తం చేస్తున్నారని బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు చెల్పూరి రాజు అన్నారు. మోడీ జన్మదినం నేపథ్యంలో గూడూరులో బిజెవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేసారు. భావిభారత నిర్మాణానికి కృషి చేస్తున్న ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా తాము ఈ కార్యక్రమం చేపట్టడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజుతో పాటు ఆసుపత్రి సూపరిండెంట్ వీరన్న, బత్తుల లక్ష్మణ్, భాస్కర్, అనిల్, శరత్, రమేష్, నగేష్ పాల్గొన్నారు.

## ఆదివాసీల ఆధ్వర్యంలో పెద్దల పండుగ

*గూడూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

ఆదివాసీల సాంప్రదాయ పండుగల్లో ఒకటైన పెద్దల పండుగను మండలానికి చెందిన ఆదివాసీ కుటుంబాల ఆధ్వర్యంలో బుధవారం జరుపుకున్నారు. ప్రతి యేడాది ఉత్తర కార్తె మొదటి బుధవారం ఆనవాయితీగా జరుపుకునే ఈ పండుగ సందర్భంగా అడవిలోకి వెళ్లి ప్రకృతి దేవతలను పూజించారు. సాంప్రదాయ రీతిలో పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కుల పెద్దలు పొడుగు కృష్ణమూర్తి, చాపల నాగయ్య, దారం స్వామి, ఐలబోయిన వీరయ్య, భద్రయ్య, సమ్మయ్య, వెంకన్న, లక్ష్మీనర్సు, వెంకన్న, ప్రభాకర్, శ్రీనివాస్, నరసయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీపై దూషణలు అర్ధరహితం

*గూడూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

ఎఐసిసి అగ్రనేత, పార్లమెంటు సభ్యుడు, దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన కుటుంబానికి చెందిన రాహుల్‌గాంధీని మహారాష్ట్రకు చెందిన బిజెపి దూషించడం అర్ధరహితం, అవివేకమని గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి తీవ్రంగా ఖండించారు. గూడూరులో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నూనావత్



రాధ, మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. దేశాన్ని అనేక సంవత్సరాలు పరిపాలించి ప్రజా సంక్షేమం కొరకు కృషి చేసిన కుటుంబానికి చెందిన రాహులగాంధీ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే విషయంలో ప్రధాని మోడీ స్పందించకపోవడం విచారకరమన్నారు. పార్లమెంటులోని ప్రధాన ప్రతిపక్షనేతగా ప్రజల సమస్యల పట్ల మాట్లాడే వ్యక్తిని దూషించడం గర్హనీయమని, వెంటనే క్షమాపణలు చెప్పకపోతే కాంగ్రెస్‌పార్టీ పెద్దెత్తున ఆందోళనలు కొనసాగిస్తుందన్నారు. అవసరమైతే రాహుల్‌గాంధీని దూషించిన సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేసారు. తెలంగాణ సచివాలయం వద్ద దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల బిఆర్ఎస్ చేస్తున్న యాగీ వారి అవివేకానికి నిదర్శనమన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఎండి యాకుబ్‌పాషా, చందు శ్రీనివాస్, సోమన్న, కన్నబోయిన వెంకన్న, అమరేందర్‌రెడ్డి, ఐలయ్య, వెంకట్‌రెడ్డి, యాదగిరి, పెసరి శివ, చందులాల్, హెచ్ శివ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి

*గూడూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

మండలంలోని అయోధ్యాపురం జెడ్పీహైస్కూల్ నుండి ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ కొరకు పోటీ పరీక్షల్లో పాల్గొనబోతున్న విద్యార్థులకు ఒక్కరుమారిన చాలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్టడీ మెటీరియల్



అందజేసారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వాంకుడోతు గోపినాథ్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న పలు సామాజిక, విద్యాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఏపూరు విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగిందన్నారు. పేద విద్యార్థులకు అండగా నిలిచేందుకు తమ ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు షహీదలీ, లక్షపతి, జగదీష్ పాల్గొన్నారు.

## ఇన్సురెన్స్ చెక్కు అందజేత

*కేసముద్రం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన గాలి వెంకటేశ్వర్లుకు ఓ ఇన్సురెన్సు సంస్థ ద్వారా మంజూరైన బీమా చెక్కును మహబూబాబాద్‌రూరల్ సిఐ సర్వయ్య, స్థానిక ఎస్ఐ మురళీధర్‌రాజ్‌లు బుధవారం ఆయన కుటుంబ సభ్యులకు అందజేసారు. వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందగా ఆయన చేసిన పాలసీకి చెందిన మంజూరైన మొత్తం రూ.6.10 లక్షలను చెక్కు రూపంలో అందజేసారు. కార్యక్రమంలో బీమా సంస్థ ప్రతినిధులు వినయ్, సంతోష్, శరత్, దస్రునాయక్, అల్లి రమేష్, శాగంటి రాములు, సంతోష్, లావణ్య, హేలు, శివ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత

*గూడూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో ఇటీవల మృతి చెందిన ఎస్‌కె అజీజ్, ఎస్‌కె పాషాల కుటుంబ సభ్యులను బిఆర్ఎస్‌పార్టీ నాయకులు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాల వారికి బియ్యం సాయంగా అందించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి నూకల సురేందర్‌తో పాటు నాయకులు రహీంపాషా, కటార్‌సింగ్, వెంకటేశ్వర్లు, సురేష్‌నాయక్, రెడ్యా, రాములు తదితరులు పాల్గొన్నారు.





## నేడు నర్సంపేటలో మెడికల్ కళాశాల ప్రారంభం

### -హాజరుకానున్న మంత్రులు, ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే

*నర్సంపేట, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

నేడు నర్సంపేట శివారు సర్వాపురం పాఖాల రోడ్డులో నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కళాశాలతో పాటు జిల్లా ఆసుపత్రులను ప్రారంభించేందుకు



వైద్య ఆరోగ్యశాఖామంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర రెవిన్యూ శాఖ, జిల్లా ఇంచార్జి శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివా స్‌రెడ్డిలు ప్రారంభి ంచనున్నారు. ఇందుకు కావాల్సిన ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరిశీలించారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర శాఖల అధికారులు



ఏర్పాట్లలో భాగస్వాములు అయ్యారు. రూ.83 కోట్ల నిధులతో గత ప్రభుత్వం మెడికల్ కళాశాలతో పాటు జిట్టా ఆసుపత్రికి నిధులు మంజూరి చేయగా పనులు పూర్తి కావడంతో ప్రారంభోత్సవానికి శ్రీకారం చుట్టారు. ఈ సంవత్సరం 50 ఎంబిబిఎస్ సీట్లు భర్తీ చేసి కళాశాల నిర్వాహణ కొనసాగించనున్నారు. మెడికల్ కళాశాల నిర్మాణంతో నర్సంపేట మెడకల్ హబ్‌గా రూపుదిద్దుకోనుంది. భవిష్యత్‌లో కూడా నర్సింగ్ కళాశాలను సైతం నిర్మించాల్సి ఉండగా అందుకు ఎమ్మెల్యే దొంతి మాధ వరెడ్డి పనులకు శ్రీకారం చుట్టే కార్యచరణ చేపట్టారు. మంత్రులతో పాటు ఎంపి బలరామ్‌నాయక్, ఇతర ఎమ్మెల్యేలు హాజరుకున్నట్లు అధికారులు తెలిపారు.

## అత్యాచార నిందితుడిని ఉరితీయాలి

*గూడూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

జైనూర్‌లో ఆదివాసీ మహిళపై అత్యాచారం చేసి హత్యాయత్నానికి పాల్పడిన దుండగుడిని ఉరితీయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు తాటి సుధాకర్ డిమాండ్ చేసారు. గూడూరులో ఆయన మాట్లాడుతూ నిందితుడిపై ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు ద్వారా విచారణ జరిపి ఉరి తీసేంతవరకు తమ సంఘం పోరాడుతుందన్నారు. జైనూర్ ఘటనలో ఎదురుదాడికి దిగిన వర్గాలపై వెంటనే ఎస్టీఎస్సీ అట్రాసిటి కేసులు నమోదు చేయాలని, రేషన్‌కార్డు, ఓటరు ఐడి కార్డులను రద్దు చేయాలని, వ్యాపార హక్కులు కూడా పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేసారు. భాధిత ఆదివాసీ మహిళకు కార్పోరేట్ వైద్యాన్ని అందించి ఆమె కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పి మండల అధ్యక్షుడు దారం సాంబరాజు, జిల్లా కార్యదర్శి దారం నరేష్, దారం భరత్, బంగారు మధుకర్, కొట్టెం రాజేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# అధికారులు అంకితభావంతో పనిచేయాలి

- వరద బాధితులకు ఇబ్బందులు లేకుండా చూడాలి - రాష్ట్ర మంత్రి సీతక్క



**మహబూబాబాద్,సెప్టెంబర్18,ప్రభాతవార్త:** జిల్లాలో అధికారులందరు అంకితభావంతో పనిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, స్త్రీ శిశుసంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అద్వైత్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో వరద బాధితులకు మనోధైర్యం కల్పించాలన్నారు. వర్షాలకు దెబ్బతిన్న 15ఆర్అండ్‌బి రహదారులకు వెంటనే మరమత్తులు చేపట్టాలన్నారు. అవసరం ఉన్నచోట వంతెనల నిర్మాణాలకు ప్రతిపాదలను సిద్దంచేయాలన్నారు. జిల్లాలో 136చెరువులకు నష్టం జరుగగా కొన్నింటికి మరమత్తులు చేయగా మిగిలిన చెరువుల పనులను వెంటనే పూర్తిచేయాలన్నారు. 2196విద్యుత్ స్థంభాలకు నష్టం జరిగిందని, 1400స్థంభాలు నూతనంగా ఏర్పాటు చేయడం జరిగిందని నూతన ట్రాన్స్‌ఫార్మర్ తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. వ్యవసాయం, ఉద్యానవన పంటలను క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలను సేకరించి నివేదికలు సిద్దం చేయాలన్నారు. వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 1160 వైద్యశిభిరాలు నిర్వహించి 19వేల 724 ఫీవర్ సర్వే నిర్వహించి గుర్తించి వారికి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ముందస్తు కమిటీలు వేసుకొని వరదల నుండి ఎలా బయటపడాలో ఫ్లడ్ మ్యాప్ బుక్ సిద్దం చేసుకోవాలన్నారు. సీతారాంతండా, రావిరాలలో సూచించిన కాలనీలను తరలించేందుకు అధికారులు సర్వేలు నిర్వహించాలన్నారు. వరదల వల్ల నష్టపోయిన బాధితులకు స్వచ్ఛంద సంస్థలు, జిల్లా పోలీస్ యంత్రాంగం చేసిన సేవలు మరువలేనివని అభినందించారు. జిల్లాలోని బ్యాంకర్లతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా రుణాలు అందించాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో మరోసారి సర్వే నిర్వహించి పూర్తి వివరాలను నివేదికను సిద్దం చేయాలన్నారు. ఈ సమీక్ష ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళినాయక్‌లు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్, జిల్లా అధనపు కలెక్టర్ లేనిన్‌వత్స వ్‌టోప్పో, డేవిడ్, జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో ఓటరుజాబితాను సరిచేయాలి

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్‌రెడ్డి



**మహబూబాబాద్,సెప్టెంబర్18,ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి ఓటరుజాబితాను సరిచేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌తో కలసి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రకారం ఇంటింటికి తిరుగుతూ మరనించిన వారి పేర్లు తొలగించి అడ్రస్ చేంజ్, ఆన్‌లైన్‌లో వచ్చిన ధరకాస్తులను విచారణ చేసి ఐటి టూల్స్ ద్వారా సరిచేయాలన్నారు. 1500ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలను గుర్తించి మరోక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ఓటరుజాబితాలో మార్పులు, చేర్పులు బిఎల్‌ఓలు యాప్‌ను వినియోగించి ఆన్‌లైన్‌లో మాత్రమే సరిచేయాలన్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్లలో చైతన్యం కల్పించడానికి స్వీప్ కార్యక్రమాల ద్వారా విద్యాసంస్థలు, సామాజిక మాద్యమాలు, బస్టాండ్ తదితర రద్దీ ప్రదేశంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోడౌన్‌ను తనిఖీ చేసి సిసి కెమెరాలను పరిసరాలను పరిశీలించారు. అనంతరం పట్టణంలోని లెనిన్‌నగర్, ఎన్‌జీవోస్ కాలనీ, ఇందిరానగర్ కాలనీ, కంకరబోడ్, రామచంద్రాపురం, గుమ్ముడూర్ కాలనీల్లో జరుగుతున్న ఇంటింటి సర్వేను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డివోలు అలివేలు, నర్సింహరావు, కలెక్టరేట్ ఎవో పవన్‌కుమార్, తహశీల్దార్ భగవాన్‌రెడ్డి, అన్ని మండలాల తహశీల్దార్లు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# సావిత్రమ్మ స్ఫూర్తితో భూ పోరాటాలు నిర్వహిస్తాం


- సిపియం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



**మహబూబాబాద్ నెహ్రూసెంటర్,సెప్టెంబర్18,ప్రభాతవార్త:** ఐద్వా పట్టణ అధ్యక్షురాలు సూర్నపు సావిత్రమ్మ ఇటీవల మృతిచెందిన నేపథ్యంలో బుధవారం స్థానిక ఆర్తీగార్డెన్‌లో సిపియం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంస్మరణసభలో సిపియం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించి ఆమె భర్త సూర్నపు సోమయ్యను ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా కార్పోరేట్ వ్యక్తుల ఆస్తులను సమకూర్చే పనిలోనే ఉన్నాయన్నారు. సామాన్య ప్రజల సౌకర్యాలను, ప్రయోజనాలను విస్మరిస్తున్నారన్నారు. దేశంలో నేడు విద్య, వైద్యం వ్యాపారమయం అయ్యాయని సంపన్నులకే తప్పా సామాన్యులకు తక్కని పరిస్థితి నెలకొందన్నారు. ప్రజల కనీస అవసరాల్లో ఒక్కటైన నిలువ నీడ కోసం కావాల్సిన భూమి అతి ఖరీదైపోయిందన్నారు. దేశంలో చదువుకుందామంటే ఉపాధి, ఉద్యోగం దోరకడం లేదన్నారు. భవిష్యత్తులో అన్ని రంగాలు, రాజకీయ పార్టీలు కుప్పకూలే పరిస్థితి ఉందని ప్రజలు ఉవ్వేత్తున పోరాటాల్లోకి వచ్చే పరిస్థితి నెలకొందన్నారు. పేదలకు భూములు పంచడం బూర్జ్వ పార్టీల వల్ల కాదని తేలిపోయిందని కేంద్రంలో, రాష్ట్రంలో పార్లమెంట్, అసెంబ్లీలో కమ్యూనిస్టులకు సీట్లు, ఓట్లు తగ్గినప్పటికీ ప్రస్తుతం కమ్యూనిస్టుల అవసరం ప్రజలకు తెలిసివచ్చిందన్నారు. నేడు కార్పోరేట్ శక్తుల సరళీకరణ ఆర్థిక విధానాల మూలంగా సామాన్య ప్రజలకు కనీస అవసరాలు నెరవేరడం లేదన్నారు. విద్యా, ఉపాధి అవకాశాలు అన్నివర్గాలకు దక్కాలంటే అది కమ్యూనిస్టు పార్టీల వల్లనే సాద్యం అన్నారు. మహబూబాబాద్ ప్రాంతంలో భూపోరాటాలు విస్తృతంగా కొనసాగుతున్నాయని భూపోరాటాల్లో మహిళలను సమీకరించడంలో సావిత్రమ్మ అగ్రస్థానంలో నిలిచారన్నారు. పార్టీలో చురుకుగా పనిచేస్తూ పార్టీ పోరాటాలకు వెన్నుదన్నుగా నిలిచిందని ఆమె మరణం బాధాకరమని, పార్టీకి తీరని లోటన్నారు. మరణం మనిషికి తప్పనిసరి అయినప్పటికీ అతి చిన్నవయసు లో సావిత్రమ్మ మరణించడం బాధాకరం అన్నారు. ఆమె ఆశయ సాధనకై కార్యకర్తలు పోరాటాలను మరింత ఉద్రుతం చేయాలని పిలుపునిచ్చారు. సూర్నపు సోమయ్య మాట్లాడుతూ తన సహా ధర్మచారిని సావిత్రమ్మ మరణం తనను తీవ్రంగా కలిచివేసిందని కన్నీటిపర్యాంతం అయ్యారు. నాకు పార్టీలో అండదంగా ఉంటూ నిరంతరం పార్టీకోసం పరితపించేవారన్నారు. ఆమె అడుగుజాడల్లోనే తమ కుటుంబం నడుస్తుందని ఆమె ఆశయ సాధనకై తాను ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు జి.నాగయ్య, సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సుంకరి వీరయ్య, సిసియం రాష్ట్ర కమిటీ సభ్యులు జి.రాములు, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ట్రైకా చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్, సిపియం రాష్ట్రకమిటీ సభ్యురాలు ఆకుల భారతి, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సైలాబ్‌బాబు, సిపియం వరంగల్‌జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగన్న, న్యూడెమోక్రసి నాయకులు మండల వెంకన్న, మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, గాడిపెల్లి ప్రమీల, చుక్కల ఉదయ్‌చందర్, ఆకుల రాజు, అలువాల వీరయ్య వివిధ ప్రజా సంఘాల నాయకులు, సిపియం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని కలిసిన బొనగాని యాదగిరి గౌడ్

**ప్రభాతవార్త-సుబేదారి:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులై ఓరుగల్లు నగరానికి విచ్చేసిన ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నారగొని కుమారస్వామి గౌడ్, రాష్ట్ర కార్యదర్శి బయ్యాగో ని కుమారస్వామి గౌడ్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు నాగపూరి రాజయ్య గౌడ్, వరంగల్ జిల్లా ప్రచార కార్యదర్శి గుల్లపల్లి సురేందర్ గౌడ్, బుర్ర శ్యామ్ గౌడ్ పాల్గొన్నారు.



# మూడు దశల్లో జరుగనున్న జీపీ ఎన్నికలు

- మొత్తం ఓటర్లు 4.09లక్షలు - మొత్తం పోలింగ్ కేంద్రాలు 2576
- జీపీ డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు తెలియచేయాలి
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో జరుగుతాయని, ఈసందర్భంగా గ్రామపంచాయతీల్లో గల వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను రూపొందించి గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించిన జాబితాల్లో అభ్యంతరాలు ఉంటే తెలియచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులకు తెలిపారు. బుధవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 283గ్రామపంచాయతీ పరిధిలో 2576వార్డులు ఉన్నాయని, ఇందులో భాగంగా మొత్తం 4,09,558మంది ఓటర్ల ఉండగా వీరిలో 2,02,981మంది పురుష ఓటర్లు ఉండగా 2,06,573మంది మహిళ ఓటర్లు కాగా, ఇతరులు నలుగురు ఉన్నారని తెలిపారు. ఇందులో మొత్తం పోలింగ్‌కేంద్రాలు 2576కాగా, బ్యాలెట్ బాక్సులు 2041ఉన్నాయని, పోలింగ్ సిబ్బంది మొత్తం 5669మంది ఉన్నారని తెలిపారు.

**మూడు దశల్లో జీపీ ఎన్నికలు..:** జీపీ ఎన్నికలు మూడుదశల్లో జరుగుతాయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. దీనిలో భాగంగా మొదటి దశలో జనగామ నియోజకవర్గంలో నర్మెట, తరిగొప్పుల, బచ్చన్నపేట, జనగామ, లింగాలఘణపురం మండలాలు ఉండగా వాటిలో మొత్తం వందగ్రామపంచాయతీల వారీగా పురుష ఓటర్లు 69,025కాగా మహిళా ఓటర్లు 70,572, ఇతరులు ఒకరు మొత్తం 1,39,598ఓటర్లు ఉన్నారని, మొత్తం పోలింగ్ కేంద్రాలు 906ఉన్నాయన్నారు. రెండవ దశలో పాలకుర్తి నియోజకవర్గంలో దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాలు ఉండగా వాటిలో మొత్తం 91గ్రామపంచాయతీల వారీగా పురుష ఓటర్లు 57,979 కాగా, మహిళా ఓటర్లు 58,514, ఇతరులు ఇద్దరు మొతతనం 1,16,495ఓటర్లు ఉన్నారని, మొత్తం పోలింగ్ కేంద్రాలు 800గా ఉన్నాయని తెలిపారు. మూడవ దశలోలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో చిల్పూరు, స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లి, జఫర్‌గడ్ మండలాలు ఉండగా వాటిలో మొత్తం 92గ్రామ పంచాయతీల వారీగా పురుష ఓటర్లు 75,977కాగా, మహిళా ఓటర్లు 77,488, ఇతరులు ఒకరు మొత్తం 1,53,466ఓటర్లు ఉన్నారని, మొత్తం పోలింగ్ కేంద్రాలు 870ఉన్నాయని తెలియచేశారు. జీపీ కార్యాలయాల్లో ప్రదర్శించిన డ్రాఫ్ట్ ఓటరు జాబితాను పరిశీలించి వాటిలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియచేయాలని తద్వారా ఓటర్ల వివరాల్లో ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే చేయవచ్చని ఇంతకుముందు అసెంబ్లీ, పార్లమెంట, ఎమ్మెల్సీ ఎన్నికల వలె ఈ జీపీ ఎన్నికల్లోనూ సహాయ సహకారాలు అందించాలని పార్టీల ప్రతినిధులను కోరారు. అదేవిధంగా ఓటర్ల జాబితాపై 15వ తేదీనుంచి 21వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, 26వ తేదీలోపు మార్పులు, చేర్పులు తొలగింపులు చేపట్టి 28వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. సమీక్ష సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీకాంత్, వివిధ పార్టీల ప్రతినిధులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

